ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 25TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 68 COST : 3\- KHAMMAM, TELANGANA


సోమవారం 25 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 68 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అమెరికా ఏవియేషన్ రంగంలో తెలంగాణ యువకుడి ఘనత

### ఓఏఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లలో అరుణ్‌కుమార్‌రెడ్డికి స్థానం

పరిగి, మే 24 అమెరికా విమానయాన రంగంలో తెలంగాణ యువకు డికి అరుదైన గౌరవం దక్కింది. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రానికి చెందిన కుదురుమల్ల అరుణ్‌కుమార్‌రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఓహియో ఏవియేషన్ అసోషియేషన్' (ఓఏఏ) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లలో సభ్యుడిగా ఎంపికయ్యారు. దోమ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మాజీ సర్పంచి కె.రాజిరెడ్డి పెద్ద కుమారుడైన అరుణ్‌కుమార్‌రెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసాన్ని కేశవరెడ్డి స్కూల్‌లో, ఇంటర్‌ను చైతన్య కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం తెలంగాణ ఏవియేషన్ అకాడమిలో ఇంజనీరింగ్ కోర్సు ముగించారు.




# వామ్మో వడదెబ్బ

- రాష్ట్రంలో ఒక్కరోజే 42 మంది మృతి
- ఒక్క ఉమ్మడి వరంగల్‌లోనే ఆదివారం17 మంది మరణం
- ఉమ్మడి ఖమ్మంలో 10 మంది.. కరీంనగర్‌లో 8 మంది మృతి
- నల్లగొండ జిల్లాలో ఐదుగురి కన్నుమూత
- మూడు రోజుల్లో 100 మంది పైనే మృత్యువాత
- పగలంతా ఎండ, వడగాలులు.. సాయంత్రం గాలివాన బీభత్సం
- ఆదివారం పలు జిల్లాల్లో వర్షాలకు తడిసిన ధాన్యం, మక్కలు
- హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో 43 డిగ్రీలకు పైగానే..

హైదరాబాద్ మే 24 రాష్ట్రంలో భానుడి భగభగలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఎండవేడిమికి తాళలేక పిట్టల్లా రాలిపోతున్నారు. రోజూ పదుల సంఖ్యలో వడదెబ్బ మరణాలు నమోదవుతున్నాయి. గతకొద్ది రోజులుగా రాష్ట్రంలో రోజూ వడదెబ్బతో 30-40 మంది వరకు మరణిస్తున్నారు. ఆదివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా 42 మంది వడదెబ్బతో మరణించారు. మరోవైపు వర్షాలు, పిడుగుపాట్లు కూడా ప్రాణాలు తీస్తున్నాయి. పగలంతా తీవ్రమైన ఎండలు, సాయంత్రం కాగానే విపరీతమైన గాలివాన భీభత్సం సృష్టిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉదయం 8-9 గంటల నుంచే మాడు పగిలే వేడి కనిపిస్తోంది. ఆదివారం రాష్ట్రంలో అనేకచోట్ల 43 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమొదయ్యాయి. సాయంత్రం కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని మక్కలు, వడ్లు తడిసిపోయాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పుల కొలిమిలా మారింది. జిల్లాలో ఆదివారం ఒక్కరోజే వడదెబ్బతో 17 మంది మరణించారు. వరంగల్ నగరంలోని ఉర్సు, కరీమాబాద్, ఎస్ఆర్ఆర్‌తోట ప్రాంతాలకు

➢ మిగతా 2వ పేజిలో..

## ముగ్గురు తెలంగాణ వాసులకు నేడు పద్మ అవార్డుల ప్రదానం



**పురస్కారాలు అందుకోనున్న డాక్టర్లు గూడూరు వెంకట్రావు,పి.విజయ్ ఆనంద్‌రెడ్డి, కూచిపూడి నృత్యకారిణి దీపికారెడ్డి**

హైదరాబాద్, మే 24 రాష్ట్రానికి చెందిన ముగ్గురికి సోమవారం ఢిల్లీలో పద్మ అవార్డులు ప్రదానం చేయనున్నారు. హైదరాబాద్ మణికొండలో నివాసముంటున్న

➢ మిగతా 2వ పేజిలో..

# ధాన్యం కొనుగోళ్లు నెలాఖరుకు పూర్తవ్వాలి

- ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని 72 గంటల్లోగా కొనాలి
- తర్వాత వచ్చే ధాన్యానికి 10 రోజుల్లోగా చెల్లింపులు పూర్తవ్వాలి
- తడిసిన ధాన్యాన్ని కొని వెంటనే బాయిల్డు మిల్లులకు తరలించాలి
- రోజుకు 3లక్షల టన్నుల ధాన్యం సేకరణను లక్ష్యంగా పెట్టుకోవాలి
- ఇప్పటివరకు 51లక్షల టన్నులు కొన్నాం లక్ష్యం 75 లక్షల టన్నులు
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు.. 10 రోజుల ప్రణాళిక ప్రకటన




హైదరాబాద్ మే 24 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరుకల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్లపై ఉత్తమ్‌కుమార్ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ధాన్యం సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు ఉత్తమ్ 10 రోజుల ప్రణాళికను ప్రకటించారు. మార్కెట్ యార్డులకు వచ్చే ప్రతి గింజను కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు వచ్చిన 8.50లక్షల టన్నుల ధాన్యాన్ని 72 గంటల్లోగా కాంటా పూర్తి చేసి లోడ్ చేయాలన్నారు. రాబోయే రోజుల్లో వచ్చే 16లక్షల టన్నుల ధాన్యాన్ని 10 రోజు ల్లో కాంటా పూర్తిచేసి రైతులకు చెల్లింపులు చేయాలన్నారు. రోజుకు 3 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు టార్గెట్ పెట్టారు. ఇందుకోసం రాత్రి పూట కూడా ధాన్యం కొనుగోళ్లు జరగాలని, గోదాముల సామర్థ్యాన్ని 7లక్షల టన్నుల మేర పెంచుతున్నామని వెల్లడించారు. ఈ వర్చువల్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లాల కలెక్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### కేంద్రం అనుమతిచ్చింది 52లక్షల టన్నులకే

రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 51లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఉత్తమ్‌కుమార్ తెలిపారు. ఇందుకు గాను రైతులకు రూ.8,749కోట్లు చెల్లించామన్నారు. రాష్ట్రం లో ప్రస్తుత సీజన్‌లో 141లక్షల టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయిందని, ఇందులో 75లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52లక్షల టన్నుల

➢ మిగతా 2వ పేజిలో..



## భారత న్యాయవ్యవస్థలో అరుదైన ఘట్టం

### త్వరలో ఒకే సమయంలో 4 హైకోర్టులకు మహిళా సీజేలు

న్యూఢిల్లీ, మే 24: భారత న్యాయవ్యవస్థలో త్వరలో తొలిసారి అరుదైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. ఒకే సమయంలో దేశంలోని నాలుగు హైకోర్టులకు మహిళా ప్రధాన

➢ మిగతా 2వ పేజిలో..

## కలిసొస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు

### ఇప్పటికి మంత్రులైన ముగ్గురు ఇన్‌చార్జి కార్యదర్శులు



హైదరాబాద్, మే 24 కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జులకు అనుబంధంగా పనిచేసిన ఇన్‌చార్జి కార్యదర్శులకు తమ సొంత రాష్ట్రాల్లో కలిసివస్తోంది. తెలంగాణ ఏర్పాటైన దగ్గరి నుంచి ఇప్పటి దాకా పనిచేసిన ఇన్‌చార్జి కార్యదర్శుల్లో ముగ్గురు.. వారి సొంత రాష్ట్రాల్లో మంత్రులయ్యారు. మరొకరు సొంత రాష్ట్రంలో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2018 ఎన్నికల ముందు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా వ్యవహరించిన కుంతియాకు అనుబంధంగా అధిష్ఠానం కర్ణాటకకు చెందిన బోసురాజును తెలంగాణ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించింది. 2018 ఎన్నికల్లోనూ, ఆ తర్వాతా ఆయన పార్టీలో కీలక భూమిక పోషించారు. అయితే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన తర్వాత.. అధిష్ఠానం బోసురాజుకు కర్ణాటక మంత్రివర్గంలో స్థానం కల్పించింది. ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవకున్నా

➢ మిగతా 2వ పేజిలో..

# ఏడాదిలోపు మోదీ సర్కార్ పతనం!


- ఏడాదిలోపు మోదీ సర్కార్ పతనం!
- విధాన వైఫల్యం వల్లే ఆర్థిక సంక్షోభం
- నీట్ పరీక్ష లీకేజీపై విద్యామంత్రి రాజీనామా చేసేవరకు విశ్రమించం
- మైనారిటీల ముసుగులో కాదు.. ముస్లిం సమస్యలపై నేరుగా పోరాడండి
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూన్ 6న మైనారిటీ, ఎస్సీల ఉమ్మడి సదస్సు



- భవిష్యత్‌లో హిందూ-ముస్లిం రాజకీయాలు ఉండవు
- అసమానతలే జాతీయ సమస్యగా మారతాయ్: కాంగ్రెస్ నేత రాహుల్
- బీజేపీ ఆగ్రహం.. విదేశీ శక్తులతో కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజం

న్యూఢిల్లీ, మే 24: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇంకో ఏడాది కంటే మనుగడ సాగించజాలదని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభానికి దాని విధాన వైఫల్యమే కారణమన్నారు. నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు కాంగ్రెస్ విశ్రమించదని స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ మైనారిటీ విభాగం సలహామండలి సమావేశంలో రాహుల్ మాట్లాడారు. 'మోదీ ప్రభుత్వం ఏడాదిలో కుప్పకూలుతుంది. దీనికి పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం ఒక కారణం కానుంది. నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ దేశంలో యువత రోడ్డెక్కుతుంటే.. మోదీ ఇటలీ వెళ్లి రీల్స్ చేసుకుంటున్నారు. ఈ లీకేజీ లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసింది. పలువురు విద్యార్థులు ప్రాణాలు కూడా కోల్పోయారు. దీనికి మోదీ బాధ్యత వహించలేదు. కనీసం విద్యామంత్రి ప్రధాన్‌ను కూడా తొలగించలేదు. ఈ విషయంలో అసలు స్పందించనేలేదు' అని ఆక్షేపించారు. దేశవ్యాప్తంగా ఈ లీకేజీపై నిరసనలు వ్యక్తమవుతున్నాయంటూ.. హైదరాబాద్‌లో ఎన్ఎస్‌యూఐ నేతృత్వంలో జరిగిన భారీ నిరసన ర్యాలీ వీడియోను

➢ మిగతా 2వ పేజిలో..



## ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాలు

- ప్రయాణికుల భద్రతకు హైటెక్ రక్షణ కవచం
- 'బస్సులో భరోసా' పేరిట నిరంతరం పర్యవేక్షణ
- ఆదిలాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

హైదరాబాద్, మే 24 ఆర్టీసీ ప్రయాణికుల రక్షణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు రక్షణ కల్పిస్తూ.. ప్రశాంతమైన వాతావరణంలో తమ గమ్యస్థానాలకు చేరుకునేలా

➢ మిగతా 2వ పేజిలో..

# ధాన్యం కొనుగోళ్లు నెలాఖరుకు పూర్తవ్వాలి

➢ మొదటి పేజీ తరువాయి

సేకరణకు మాత్రమే అనుమతి ఇచ్చిందని ఉత్తమ్‌కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దు జిల్లాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. తాలు, తరుగు పేరుతో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, వెంటనే ఆ ధాన్యాన్ని బాయిల్డు మిల్లులకు తరలించాలని సూచించారు. నిజామాబాద్, కామారెడ్డి, నల్లగొండ, నారాయణపేట, ఖమ్మం జిల్లాలు ధాన్యం సేకరణలో ముందంజలో ఉన్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. కాగా, వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు ప్రచారాలను ఖండించాలని, రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న విషయాన్ని ప్రజలకు చేరవేయాలని చేయాలని ఉత్తమ్ ఆదేశించారు.

### మహిళా సంక్షేమ వారంపై మంత్రి సీతక్క సమీక్ష

ఉత్తమ్ సమీక్ష అనంతరం ఇదే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు శాఖకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహించనున్న 'మహిళా సంక్షేమ వారం' పై చర్చించారు. గ్రామ,మండల స్థాయిలో ఇందిరా మహిళాశక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాలకు శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట- అంగన్వాడీ బాటపై కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## ముగ్గురు తెలంగాణ వాసులకు నేడు పద్మ అవార్డుల ప్రదానం

డాక్టర్ గూడూరు వెంకట్రావు, జూబ్లీహిల్స్ వాసులైన దీపికారెడ్డి, డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్‌రెడ్డి నేడు పద్మశ్రీ పురస్కారాలు అందుకోనున్నారు. డాక్టర్ గూడూరు వెంకట్రావు ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు. మినిమల్ ఇన్వేసివ్ సర్జరీ, గ్యాస్ట్రో, లివర్, ప్యాంక్రియాస్ చికిత్సల్లో నిపుణుడు. 12 వేలకు పైగా శస్త్రచికిత్సలు, 16 వేల ఎండోస్కోపీ ప్రక్రియలు నిర్వహించారు. ఏఐజీ హాస్పిటల్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందారు. హైదరాబాద్‌కు చెందిన దీపికారెడ్డి ప్రసిద్ధ కూచిపూడి నృత్యకారిణి, కొరియోగ్రాఫర్‌గా కూడా పనిచేస్తున్నారు. 5 దశాబ్దాలుగా నృత్యరంగంలో సేవలు అందిస్తున్నారు. దీపాంజలి ఇనిస్టిట్యూట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చారు. దేశ, విదేశాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. సంగీతోత్సవాలు, రాష్ట్ర, జాతీయ అవార్డులు పొందారు. డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్‌రెడ్డి ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు. అపోలో క్యాన్సర్ సెంటర్‌లో సీనియర్ డాక్టర్. 33 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. 15 వేలకు పైగా క్యాన్సర్ బాధితులకు చికిత్సలు చేశారు. క్యాన్సర్ అవగాహన, చికిత్స అందుబాటుకోసం క్యూర్ ఫౌండేషన్ స్థాపించారు. ప్రజారోగ్యంపై, ముఖ్యంగా పొగాకు వ్యతిరేక ప్రచారంలో కీలకపాత్ర పోషించారు.

## కలిసొస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు

ఎమ్మెల్సీని చేసి మరీ క్యాబినెట్‌లో చోటు కల్పించింది. అలాగే కర్ణాటకకే చెందిన సలీం అహ్మద్ గతంలో తెలంగాణలో ఇన్‌చార్జి కార్యదర్శిగా వ్యవహరించారు. తదనంతర కాలంలో ఆయనను అధిష్ఠానం కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది. అలాగే ఎమ్మెల్సీనీ చేసింది. ఇక ఇటీవలి వరకూ తెలంగాణ ఇన్‌చార్జి కార్యదర్శులుగా వ్యవహరించిన విష్ణునాథ్‌కు కేరళ మంత్రివర్గంలో, విశ్వనాథన్‌కు తమిళనాడు మంత్రివర్గంలో చోటు దక్కింది. కేరళ ఎన్నికల్లో పోటీ చేసిన విష్ణునాథ్.. ఆ ఎన్నికలకు ముందే ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఆయన స్థానంలో అధిష్ఠానం సచిన్ సావంత్‌ను నియమించింది. కేరళ ఎన్నికల్లో గెలిచిన విష్ణునాథ్‌కు యూడీఎఫ్ మంత్రివర్గంలో చోటు లభించింది. ఇక తమిళనాడుకు చెంది న పి.విశ్వనాథన్‌కు అనుకోని అవకాశం దక్కింది. తమిళనాడు ఎన్నికల్లో డీఎంకేతో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ కేవ లం ఐదు సీట్లు గెలుచుకుంది. ఎన్నికల అనంతరం జరిగిన నాటకీయ పరిణామాల్లో విజయ్ పార్టీ టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ నుంచి ఇద్దరికి విజయ్ క్యాబినెట్‌లో చోటు దక్కింది. ఆ ఇద్దరిలో ఒకరైన విశ్వనాథన్‌కు ఉన్నత విద్యాశాఖ మంత్రిగా అవకాశం దక్కింది. ఏది ఏమైనా తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి కార్యదర్శులుగా వ్యవహరించిన వారిని సొంత రాష్ట్రాల్లో అదృష్టం కలిసొస్తుందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో నడుస్తోంది.

### సీఎం రేవంత్‌ను కలిసిన తమిళనాడు మంత్రి విశ్వనాథన్

తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి పి.విశ్వనాథన్ ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వనాథన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. కొత్తగా తమిళనాడు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయనను అభినందించారు. ప్రజాభవన్‌కు వెళ్లిన విశ్వనాథన్.. మంత్రి సీతక్కను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు.

## మోదీ పర్యటనలో భద్రతా లోపం..ఆరుగురు పోలీసుల సస్పెన్షన్

న్యూఢిల్లీ, మే 24: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవం, ఆ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ 70వ పుట్టినరోజు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రయాణించిన మార్గానికి సమీపంలో పలు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం సంచలనమైంది. రెండు జిలెటిన్ స్టిక్స్‌లు, ఆరు ఇన్‌సెన్స్ స్టిక్‌లు, ఒక అగ్గిపెట్టె, సెల్‌ఫోన్ టేపులు, బ్యాటరీ ప్యాక్, వైర్లు, ఒక సర్క్యూట్ బోర్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాని పర్యటనకు సుమారు గంటన్నర ముందు ఈ పేలుడు పదార్థాలు కనిపించాయి. ఈ ఘటనపై పేలుడు పదార్థాల చట్టంలోని పలు సెక్షన్ల కింద బెంగళూరు సౌత్ జిల్లా కగ్గలిపుర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఇంతవరకూ పోలీసులు ఎలాంటి అరెస్టులు చేయలేదు. దర్యాప్తునకు సహకరించేందుకు ఢిల్లీ నుంచి ఎన్ఐఏ టీమ్‌ను కూడా రప్పించారు.

# వామ్మో వడదెబ్బ

చెందిన ఆవునూరి రాజు (46), బేతి అశోక్ (55), చింతనూరి సరోజ(70), మైదం శ్రీను (55) వడదెబ్బతో మరణించినట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వీరగాని వీరమ్మ (84), కొత్త రామయ్య (86), తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన అత్తిలి రాము (60), టీక్యాతండాకు చెందిన జాటోత్ బీమోజీ (85), నాంచారిమడూరుకు చెందిన సోమ నారాయణ (65), కేసముద్రం స్టేషన్ బడితండాకు చెందిన అజ్మీరాలచ్యా (72), గూడూరు మండల కేంద్రంలోని చిట్యాల గడ్డకు చెందిన పాపాని ఎల్లమ్మ (68), తొర్రూరు పట్టణానికి చెందిన పైండ్ల నర్సయ్య (43), జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన తేలు పెద్ది మల్లవ్వ (70), వర్ధన్నపేటకు చెందిన చందు ఐలయ్య(88) వడ దెబ్బతో చనిపోయారు. శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కుక్కల సారయ్య(74) వడదెబ్బతో ఆయిల్‌పామ్ తోటలో మృతి చెందగా.. యజమాని తీరుపై ఆగ్రహించిన మృతుడి కుటుంబ సభ్యులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో మొలుగూరి నర్సింహరాములు (62) గేదెలను మేతకు తీసుకెళ్లి ఎండకు అస్వస్థతకు గురై మృతిచెందాడు. పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో నూక సాంబయ్య (65) శనివారం వ్యవసాయ పనులకు వెళ్లి అస్వస్థతకు గురయ్యాడు. ఆదివారం ఉదయం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం వడదెబ్బతో 10 మంది చనిపోయారు. మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కొరివి అచ్చయ్య(79), నేలకొండపల్లి మండలం మూటాపురం, నేలకొండపల్లికి చెందిన నంబూరి చిన నారాయణ(45), భీమాల వెంకటేశ్వర్లు (53), ఖమ్మం నగరంలోని పాతబస్టాండ్‌లో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఎండదెబ్బతో మృతి చెందాడు. కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన సాయి చరణ్(35), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుకు చెందిన వంశీకృష్ణ(33), భద్రాచలంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన మాటూరి సావిత్రి (71), కండె వెంకన్న(42), చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామానికి చెందిన ఎన్.రజినీకాంత్ (36), ఖమ్మంలోని రామన్నపేటకు చెందిన గురజాల ఏడుకొండలు(50) వడదెబ్బతో ఆదివారం మృతి చెందారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం వడదెబ్బతో ఐదుగురు మరణించారు. నిడమనూరు మండలం నారాయణగూడెంకు చెందిన పల్లా నర్సిరెడ్డి (74), యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన కామిటికారి వెంకటేష్ (47), సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం ఇస్తాళాపురంలో మడిపల్లి ఐలయ్య (66), కోదాడకు చెందిన ఏర్పుల శివ (40), నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో పంజాబ్‌కు చెందిన జైపాల్‌సింగ్ (36) వడదెబ్బకు మృతిచెందారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివారం వడదెబ్బతో 8 మంది మృతి చెందారు. హుజూరాబాద్ పట్టణానికి చెందిన టేకుల రాజు (45), జమ్మికుంట పట్టణంలోని శివాలయం వద్ద భిక్షాటన చేసే 65 ఏళ్ల వృద్ధుడు వడదెబ్బతో ఆదివారం చనిపోయారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన యాదగిరి కనకయ్య(60), ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన గంద్ర సత్తమ్మ(65), య్యైటింక్లయిన్‌కాలనీకి చెందిన ముత్యం అశోక్(39), జగిత్యాల మండలం రాయికల్ పట్టణానికి చెందిన ఎద్దండి రాజవ్వ (85), గోదావరిఖనిలో సంపత్ (50) అనే మెకానిక్ వడదెబ్బకు మరణించారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రానికి చెందిన ఆదే లోడన్న (52) వడదెబ్బతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. లోడన్న సోదరుడు గణపతి శనివారం మృతి చెందాడు. నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో జేవిలాల్ (46) అనే వ్యక్తి మృతిచెందాడు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లిలో నరేశ్ (34) వడదెబ్బతో చనిపోయాడు.

### హైదరాబాద్‌లో భగభగలు

హైదరాబాద్‌లోనూ వేసవి ప్రతాపం తీవ్రంగా ఉంది. ఆదివారం కార్వాన్‌లో 42.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మలక్‌పేటలో 42.6 డిగ్రీలు, ఉప్పల్, హయత్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో 42.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం సమయంలో రోడ్లపై రద్దీ తగ్గింది. గాలిలో తేమశాతం పెరగడంతో ఉక్కపోత పెరిగింది.

### పగలంతా ఎండ.. సాయంత్రం గాలివాన

పలు జిల్లాలో పగలంతా తీవ్రమైన ఎండలు.. సాయంత్రం కాగానే గాలివాన భీభత్సం సృష్టిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ఆదివారం అన్ని మండలాల్లో 43 డిగ్రీలపైనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా మెండోరలో 45.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పగలంతా ఎండ తీవ్రత కొనసాగింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఈదురుగాలులతో వర్షం కురిసింది. కృష్ణ మండలంలో అత్యధికంగా 54 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వనపర్తి జిల్లాలో రెండు రోజులుగా సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలు పడుతున్నాయి. అయినా ఎండ తీవ్రత మాత్రం కొనసాగుతూనే ఉంది. ఆదివారం అత్యధికంగా మదనాపురం మండలంలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో కూడా పలుచోట్ల వర్షాలు కురిశాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మొక్కజొన్న రాశులు తడిసిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం పగలంతా తీవ్రమైన ఎండలు కాయగా, రాత్రి పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ రూరల్ మండల పరిధిలోని గాజులపేట గ్రామానికి చెందిన రైతు ఆనె సత్యనారాయణ పొలంలో కట్టేసి ఉన్న కాడెద్దులు సోమవారం తెల్లవారుజామున పిడుగుపాటుతో మృతి చెందాయి. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని గుండాలకు చెందిన వావిళ్ల చిట్టెమ్మ పొలంలో కట్టేసిన పాడి ఆవు పిడుగుపాటుకు మృతి చెందింది. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల ఆదివారం సాయంత్రం వర్షం బీభత్సం సృష్టించింది. బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల్, కొడంగల్ మండలాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షం కురిసింది. బొంర్ష?సపేట్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. దౌల్తాబాద్ మండలం దేవరఫస్లాబాద్, గోకఫస్లాబాద్, దౌల్తాబాద్, ఈర్లపల్లి, చెల్లాపూర్ గ్రామల్లో పొలాల వద్ద వడ్లు తడిసిముద్దయ్యాయి. షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వర్షానికి ధాన్యం, మొక్కజొన్నలు తడిసిపోయాయి. మర్పల్లిలో రెండెకరాల అరటితోట ఈదురు గాలులుకు నేలవాలింది. బషీరాబాద్ మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. తలకొండపల్లి మండలం తుమ్మలకుంట తండాలో పిడుగుపడి ఒక ఆవు మృతిచెందింది.

## ఏడాదిలోపు మోదీ సర్కార్ పతనం!

రాహుల్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకూ, నీట్ వంటి ప్రశ్నపత్రాల లీకేజీలను నివారించడానికి ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసేంత వరకూ విశ్రమించం." అని పేర్కొన్నారు. కాగా.. ముస్లింలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించేటప్పుడు.. మైనారిటీలంటూ విశాలమైన 'ముసుగు' వేయనక్కర్లేదని.. నేరుగా, బహిరంగంగా 'ముస్లిం'ల సమస్యలనే చెప్పి పోరాడాలని శనివారంనాటి సలహా కమిటీ భేటీలో రాహుల్ స్పష్టంచేశారు. ముస్లింలు, దళితులు, ఓబీసీలు, ఇతరులకు ఏదైనా అన్యాయం జరిగితే.. బాధిత వర్గం పేరు చెప్పడానికి సందేహించనవసరం లేదని స్పష్టంచేశారు. భవిష్యత్‌లో హిందూ- ముస్లిం రాజకీయాలు ఉండవని, పెరుగుతున్న అసమానతలు, ద్రవ్యోల్బణం ప్రధాన జాతీయ సమస్యగా మారతాయన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల కోసం జూన్ 6న కాంగ్రెస్ మైనారిటీ, ఎస్సీల ఉమ్మడి సదస్సు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఆర్థిక సవాళ్ల నుంచి జనం దృష్టి మరల్చేందుకు బీజేపీ, ఆర్ఎ?సఎస్ మతపరమైన విభజన తీసుకొస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్‌లో నిజమైన రాజకీయ పోటీ ధనికులు, పేదల మధ్యే ఉంటుందని చెప్పారు.

### ముస్లింలకు చేరువయ్యేందుకే..

ముస్లింలకు చేరువయ్యేందుకే రాహుల్ 'ముస్లిం' సందేశం ఇచ్చారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కేరళలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే అసోం ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన 19 అసెంబ్లీ స్థానాల్లో 18 మంది ముస్లింలే. ఈ నేపథ్యంలో తన పార్టీపై ముస్లిం ఓటర్లలో విశ్వాసం తిరిగి పాదుగొల్పడం కోసం రాహుల్ తాజా సందేశం ఇచ్చారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే వచ్చేఏడాది కీలక రాష్ట్రాలైన యూపీ, గుజరాత్, పంజాబ్‌తో పాటు ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ముస్లింలు, ఎస్సీలకు దగ్గరయ్యేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మక సమావేశాలు నిర్వహిస్తోందని.. ఒంటరి పోటీలకూ సిద్ధమవుతున్నట్లుగా ఉందంటున్నారు.

## అరాచకాల సృష్టికి రాహుల్ యత్నాలు: బీజేపీ

న్యూఢిల్లీ, మే 24: ఏడాదిలో మోదీ సర్కారు కుప్పకూలుతుందన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు దేశంలో అరాచకాల సృష్టికి ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టింది. విదేశీ శక్తుల ప్రోద్బలంతో మోదీ సర్కారును అస్థిరపరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, బీజేపీ నేతలు సుధాంశు త్రివేది, సంబిత్ పాత్రా ఆదివారం విరుచుకుపడ్డారు. ఏఐసీసీ మైనారిటీ విభాగం భేటీలో రాహుల్ వ్యాఖ్యలు 'టూల్‌కిట్ గ్యాంగ్' భారీ కుట్రను బయటపెట్టాయని గోయల్ 'ఎక్స్'లో ధ్వజమెత్తారు. 'ఆయనది మామూలు ప్రకటన కాదు. దేశంలో అరాచకాన్ని వ్యాపింపజేసేందుకు పెద్ద కుట్రగా కనిపిస్తోంది. ప్రత్యక్ష పోరులో బీజేపీని ఓడించలేమని రాహుల్‌కు, ఆయన సహాయకులకు అర్థమైంది. అందుకే దేశవ్యాప్తంగా హింసను ప్రజ్వలింపజేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అని ధ్వజమెత్తారు. రాహుల్ మాటల్లో రాజకీయ నిస్పృహ ఉందని.. అంతేగాక దేశాన్ని అస్థిరపరచాలనే ప్రమాదకర మనస్తత్వాన్ని ఆయన బహిరంగంగా చాటుకున్నారని త్రివేది అన్నారు. ఎన్నికల్లో వరుస ఓటములతో కాంగ్రెస్ కుదేలైందని ఎద్దేవా చేశారు.


## ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాలు

బస్సుల్లో అత్యాధునిక సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ 'బస్సులో భరోసా' పేరిట సరికొత్త హైటెక్ భద్రతా ప్రాజెక్టును అమల్లోకి తెచ్చింది. తొలి దశలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రారంభించారు. ఈ సరికొత్త భద్రతా వ్యవస్థ కింద ఆదిలాబాద్ రీజియన్ పరిధిలోని సుమారు 175 బస్సుల్లో ఈ అత్యాధునిక నిఘా నేత్రాలను అమర్చారు. ఈ విజువల్స్ అటు డ్రైవర్, కండక్టర్లకు అందుబాటులో ఉండటమే కాకుండా ఆర్టీసీ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించేలా కనెక్ట్ చేశారు. దీనివల్ల బస్సుల్లో దొంగతనాలు చేసే ముఠాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను ముందే గుర్తించి అప్రమత్తం కావడానికి అవకాశం ఉంటుంది. మహిళా ప్రయాణికులపై వేధింపులు, దొంగతనాలు, అనుచిత ప్రవర్తన వంటి ఘటనలకు చెక్ పెట్టేలా ఆర్టీసీ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో సుదూర ప్రాంతాలకు ఒంటరిగా ప్రయాణించే మహిళలు, వృద్ధ ప్రయాణికులకు ఆర్టీసీ చర్య భరోసా కల్పించనుంది. ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు సాధించే ఫలితాలను బట్టి రాష్ట్రంలోని అన్ని డిపోల బస్సుల్లో సీసీ కెమెరాలకు అమర్చేందుకు సంస్థ యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కాగా, ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని సంస్థ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. ప్రయాణికులకు భద్రతతోపాటు సిబ్బంది పనితీరు మెరుగుపడుతుందని, ప్రయాణికుల పట్ల సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

## భారత న్యాయవ్యవస్థలో అరుదైన ఘట్టం

న్యాయమూర్తులు నేతృత్వం వహించనున్నారు. ప్రస్తుతం గుజరాత్, మేఘాలయా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులుగా జస్టిస్ సునీతా అగర్వాల్, జస్టిస్ రేవతి మోహితె డెరె, జస్టిస్ లీసా గిల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సిక్కిం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మీనాక్షి ఎం రాయ్‌ను నియమించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. పట్నా హైకోర్టు ప్రస్తుత చీఫ్ జస్టిస్ సంగమ్ కుమార్ సాహు జూన్ 4న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో జస్టిస్ రాయ్‌ను నియమించాలని సుప్రీం కోర్టు కొలీజియం ఈ నెల 22న ఆమోదం తెలిపింది. జస్టిస్ రాయ్ నియామకంతో ఒకే సమయంలో హైకోర్టులలో నలుగురు మహిళా ప్రధాన న్యాయమూర్తులు విధులు నిర్వహించనున్నారు.

## సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్‌కు.. జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా కు సన్మానం చేసిన ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

ఖమ్మంలోని ఎన్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా కు అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి పాల్గొని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌ను మరియు ఖాదర్ బాబాను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, పట్టణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సుడా చైర్మన్‌గా పువ్వాల దుర్గాప్రసాద్ మరియు ఖాదర్ బాబా సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## 14 ఏళ్ల తర్వాత కలిసిన మధుర జ్ఞాపకాలు..

- ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
- 2011-12 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



సూర్యాపేట మే 25 (అక్షరం న్యూస్ ):

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2011-2012 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కుర్రి సాయి కుమార్, బంటు భవాని, మద్దిరాల శిరీషల ఆధ్వర్యంలో స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు.దాదాపు 14 సంవత్సరాల అనంతరం సహ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడంతో పాత జ్ఞాపకాలు మళ్లీ మదిలో మెదిలాయి. చిన్ననాటి పాఠశాల రోజులు, గురువుల బోధనలు, స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువులు బిక్షం, రామకృష్ణ, సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, వేణు లను పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమ జీవితాలలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని, వారి మార్గదర్శకత్వమే తమ భవిష్యత్తుకు బాటలు వేసిందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న గురువులు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగి మళ్లీ కలిసి ఆత్మీయంగా సమావేశం కావడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సమ్మేళనాలు పాత అనుబంధాలను మరింత బలపరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని సందడి చేశారు.ల

## 31న ముంబైలో సమతా సైనిక్ దళ్ శతాబ్ది మహాసభలు

- తెలంగాణ నుంచి భారీగా తరలిరావాలని డా. మార్షల్ దుర్గం నగేష్ పిలుపు



జ్యోతి నగర్ ఎన్టిపిసి , మే 24 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ శతాబ్ది మహాసభలను ఈ నెల 31న ముంబైలో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సమతా సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రామ్ గణేష్ గడ్కరీ రంగాయతన్ థియేటర్‌లో ఈ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా అంబేద్కర్ వాదులు, సామాజిక ఉద్యమకారులు, సమతా సైనిక్ దళ్ నాయకులు, యువజన ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.1926లో అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ సామాజిక న్యాయం, సమానత్వం, స్వాభిమాన పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతోందని డా. నగేష్ తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల హక్కుల సాధనలో సమతా సైనిక్ దళ్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలపై దాడులు పెరుగుతున్నాయని, యువత అంబేద్కర్ ఆశయాల దిశగా సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. శతాబ్ది మహాసభల్లో సామాజిక న్యాయం, దళిత--బహుజన హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ, యువత పాత్ర వంటి అంశాలపై విస్తృత చర్చలు జరగనున్నాయని తెలిపారు.తెలంగాణలోని ప్రతి జిల్లా నుంచి ప్రత్యేక బృందాలతో సమతా సైనికులు మహాసభలకు హాజరుకావాలని ఆయన కోరారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యపోరాటమే మార్గమని, శతాబ్ది మహాసభలు ఆ దిశగా కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని డా. మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు.

# గోదావరిఖని తిలక్‌నగర్‌లో 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్,గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిలక్‌నగర్‌లో నేర నియంత్రణ,ప్రజా భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో 'కార్డన్ అండ్ సెర్చ్' (జశీతీసశీఅ ఖఅ‌ం నాఘతీఎష్ట్ర) ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తమ వాహన పత్రాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుని, సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.ఫైన్ల భయం కోసం కాకుండా,ప్రాణరక్షణ కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని డీసీపీ స్పష్టం చేశారు. కేవలం తక్కువ దూరం పాల కోసమో,కూరగాయల కోసమో వెళ్లేటప్పుడు హెల్మెట్ అవసరం లేదనే ఆలోచన ప్రమాదకరమని తెలిపారు.ప్రమాదం ఎప్పుడు,ఎక్కడ సంభవిస్తుందో తెలియదని,కాబట్టి ప్రతి ప్రయాణంలోనూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం, అతివేగంతో ప్రయాణించడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అపరిచిత లింకులను ఓపెన్ చేయకూడదని హెచ్చరించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయడం ద్వారా బ్యాంక్ ఖాతాల్లోని సొమ్మును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.అదనపు డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు లోనై మోసపోవద్దని సూచించారు.మోసపోయిన తర్వాత 100 లేదా 1930కు కాల్ చేయడం కంటే, ముందుగానే అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తపడటం ఉత్తమమని తెలిపారు.ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిజిటల్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నేరరహిత సమాజ స్థాపనలో పోలీసులతో పాటు ప్రజల పాత్ర కూడా ఎంతో కీలకమని డీసీపీ అన్నారు. ప్రజలే యూనిఫాం లేని పోలీసులని పేర్కొంటూ,తమ పరిసరాల్లో జరుగుతున్న అనుమానాస్పద, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజలు ఇచ్చే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ప్రజల చొరవతోనే సమాజంలో నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని అన్నారు.యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు.గంజాయి సరఫరా లేదా విక్రయాలపై ఎలాంటి సమాచారం అందినా వెంటనే స్పందించి, వాటిని సమూలంగా నిర్మూలించేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.నేరాల నియంత్రణలో పోలీసులకు ప్రజల సహకారం అత్యంత అవసరమని,ఏ చిన్న అనుమానాస్పద సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.యువత జీవితంలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని, మత్తుకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని డీసీపీ పిలుపునిచ్చారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు

# బి కేటగిరి హోదా కోసం కృషి...

- కాంట్రాక్టు కార్మికులకు కార్మికులకు లాభం
- బిఎంఎస్ తోనే కార్మికుల హక్కుల సాధన
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అనేక భారీ పరిశ్రమలు కలిగి ఉన్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు బి కేటగిరి హోదా కల్పించేందుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి తో చర్చించి అమలు జరిగేందుకు కృషి చేస్తానని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. ఆదివారం రామగుండం ఎన్టిపిసి పర్మనెంట్ టౌన్షిప్ లో బిఎమ్ఎస్ అనుబంధ ఎన్ టి పి సి కార్మిక భవన్ నూతన



కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎంఎల్ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సి కమిషన్ జాతీయ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రం మాట్లాడుతూ వేలాదిమంది కార్మికులు కలిగిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్ టి పి సి, సింగరేణి,ఆర్ ఎఫ్ సి ఎల్ తో పాటు పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు బి కేటగిరి హోదా కోసం కేంద్ర కార్మిక శాఖ మంత్రి తోపాటు ఢిల్లీలో ఇతర ఉన్నతాధికారులతో చర్చించి అమలు జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బిఎంఎస్ కార్మిక సంఘం కార్మిక వర్గంలో పట్టు సాధించి బలోపేతంగా ఎదిగిందని అన్నారు, బి ఎం ఎస్ కు దేశవ్యాప్తంగా ఐదు కోట్ల సభ్యత్వం కలిగిన అతిపెద్ద కార్మిక సంఘం అని అన్నారు, బి ఎం ఎస్ ఇతర కార్మిక సంఘాల మాదిరిగా కార్మికులకు మోసపూరితమైన వాగ్దానాలు చేసి కార్మికులను మభ్యపెట్టదని అన్నారు, కార్మికులకు చెప్పింది చేస్తూ ఎన్ టి పి సి, సింగరేణి,ఆర్ ఎఫ్ సి ఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో బలోపేతంగా ఎదిగి కార్మికుల హక్కులను సాధిస్తు ఆదర్శవంతంగా ఉంటుందని అన్నారు, మహారత్నహోదా కలిగిన ఎన్టిపిసి కార్మికులకు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు, పెండింగులో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు



అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు ఐఎస్ఓ9001 స్టాండింగ్ లను మెయింటైన్ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యదర్శి అడిషనల్ ఎంబిసీ మెంబర్ ఆర్ ఎన్ గణేష్ మాట్లాడుతూ ఎన్ టి పి సి ప్రాజెక్టులో కొంతమంది కార్మికులకు పి ఆర్ ఎం ఎస్ అమలు కావడం లేదని దానిని త్వరలోనే అమలు జరిగేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్ టి పి సి, ఈ డి చందన కుమార్ సమంత, స్థానిక బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు చల్ల సత్యనారాయణ రెడ్డి రంజిత్ కుమార్ యాదగిరి సత్తయ్య కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### లయన్ జోన్ చైర్‌పర్సన్ సమక్షంలో

## పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా చలివేంద్రాల ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 24: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు నగరపాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆదివారం చలివేంద్రాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహంకాళి స్వామి హాజరై ప్రారంభోత్సవాలు నిర్వహించారు.జోన్ చైర్‌పర్సన్ లయన్ నార్ల ప్రసాద్ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ లేబర్ అడ్డా, కళ్యాణ్‌నగర్ హోల్‌సేల్ మార్కెట్, గౌతమీనగర్ సెంటర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ గేట్ సమీపంలో, గోదావరిఖని బస్టాండ్ ప్రవేశ ద్వారం వద్ద, ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డు, ఎన్టీపీసీ ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.

ఈ చలివేంద్రాలకు దాతలుగా కీ.శే. నార్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా నార్ల ప్రసాద్, కీ.శే. కొలిపాక బుచ్చయ్య జ్ఞాపకార్థంగా కొలిపాక సతీష్ సేవలందించారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి, గోదావరిఖని వాసవి, గోదావరిఖని లక్ష్మీనగర్, జ్యోతినగర్ ప్రగతి క్లబ్బుల సభ్యులు కూడా సహకారం అందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గవర్నర్ లయన్ ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి, గంగాధర్, గ్లోబల్ యాక్షన్ టీమ్ సభ్యుడు లయన్ బంక రామస్వామి, ప్రాంతీయ చైర్‌పర్సన్ లయన్ రాజేందర్, జోన్ చైర్‌పర్సన్ నార్ల ప్రసాద్, క్లబ్ అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్, మామిడిపల్లి శ్రీధర్, రేణుకుంట చందర్, మహేందర్ రెడ్డి, కొలిపాక సతీష్, రాహుల్, రోహిత్, కె లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

- మల్లావరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్
- బాడవ చేను గ్రావెల్ రోడ్డు పనులకు
- శంకుస్థాపన చేసిన..సర్పంచ్, ఉప సర్పంచ్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24/ తల్లాడ (అక్షరం న్యూస్)

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల హామీ మేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో బాడవ చేను రోడ్డు గ్రావెల్ నిర్మాణం పనులకు మల్లావరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ఉపసర్పంచ్ ధారావత్ యశోద చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ ..రైతుల సంక్షేమం కోసం 2 లక్షల రూపాయల రుణమాఫీ రైతుబంధు, రైతు బీమా సబ్సిడీపై యంత్ర పరికరాలు ఉచిత విద్యుత్తు అందించారని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి మేలు జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

రాగమయి దయానంద్ సహకారంతో..

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె సిద్ధిక్ మియా, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు , దుగ్గదేవ సీతారాములు, బెల్లంకొండ ఆంజనేయులు, ఎర్రి కృష్ణారావు, భూక్య అంజయ్య, ఎమ్మెల్ శీను, అయినాల రామలింగేశ్వర రావు, తోట కృష్ణయ్య, తోట మురళి, కటికీ రాఘవరావు, దాసరి శీను, ధనకొండ జగన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల పాఠశాల/ కళాశాల గెస్ట్ టీచర్ పోస్ట్ లకు ఆహ్వానం...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 వైరా (అక్షరం న్యూస్)

వైరా: తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల/ కళాశాల వైరా (బాలికలు), బూర్గంపాడు (బాలికలు) ఎన్కూర్ (బాలురు) నందు 2026 27 విద్యా సంవత్సరం లో ఇంగ్లీష్ మీడియం లో బోధించుటకు ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ లు గా పని చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలంగాణ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల రమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైరా, బూర్గంపాడు (బాలికలు) పాఠశాలలకు మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. జూనియర్ కళాశాల ల్లో మాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బోటనీ , జువాలాజి, సంస్కృత సబ్జెక్ట్ లు, పి జి టి . సంబంధిత పోస్టులలో పి జి,బి ఈ డి , టెట్. టి జి టి సంబంధిత పోస్టుల కు డిగ్రీ, బి ఈ డి టెట్ అర్హతలు గా నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణ గురుకుల పాఠశాల/ కళాశాల ఎన్కూర్ నందు అందజేయాలని తెలిపారు. దరఖాస్తులు 25 05 2026 నుండి 27 05 2026 సాయంత్రం వరకు మాత్రమే స్వీకరించబడునని తెలిపారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించు సమయమని, ఇతర వివరాల కోసం గురుకుల పాఠశాల వైరా, ఎన్కూర్, బూర్గంపాడు ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని వైరా ప్రిన్సిపాల్ బి రమ తెలిపారు.

## నూతన చైర్మన్ లు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహమ్మద్ ఖాదర్ బాబా ల ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 తల్లాడ ( అక్షరం న్యూస్)

ఖమ్మం పట్టణంలో ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సూడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్ కిజిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఇరువురి చైర్మన్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెద్దంపేట్‌లో "రచ్చగుట్ట" అక్రమ తవ్వకాలపై ఆగ్రహం

- మట్టిని తరలింపును వెంటనే నిలిపివేయాలని పి.వై.ఎల్, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామంలోని ప్రకృతి అందాలకు ప్రతీకగా నిలిచిన పురాతన "రచ్చగుట్ట"ను కాపాడాలని, అక్కడ జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపును వెంటనే నిలిపివేయాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మరియు ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పెద్దంపేట్ గ్రామంలోని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పి.వై.ఎల్ గ్రామ కమిటీ సమావేశం బండి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అఖిలభారత రైతు-కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పైడిపల్లి రమేష్, పి.వై.ఎల్ రాష్ట్ర నాయకులు ఆరుమూల్ల తిరుపతి ఎ ా ల ో ్ర ని మాట్లాడారు. వారు మాట్లాడుతూ... పెద్దంపేట్ గ్రామానికి గుండెకాయలాంటిదిగా నిలిచిన "రచ్చగుట్ట" ప్రకృతి ప్రసాదించిన అరుదైన అందమని పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే కాంట్రాక్టర్లు అక్రమంగా గుట్ట మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. గ్రామ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ తవ్వకాలు కొనసాగించడం చట్ట విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "రచ్చగుట్ట"ను పరిరక్షించేందుకు గ్రామ ప్రజలంతా ఐక్యంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నారని, అక్రమ తవ్వకాలు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, వార్డు సభ్యుడు ఆర్మూల సృజన్ కుమార్, పి.వై.ఎల్ నాయకులు ఇదునూరి బాబు, నల్ల తీగల రమేష్, బండి శ్రావణ్, కోడిపుంజుల శ్రావణ్, పొనగంటి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా, జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి....

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు..
- సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు..
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు..
- మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు..
- ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- సుడా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ లకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు. సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. 2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూజిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి..

- ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న
- ఫీజుల దోపిడిని హరికట్టాలి...
- విద్యార్థులందరికీ న్యాయమైనను విద్యను తెలంగాణ ప్రభుత్వం అందించాలి..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, కట్టుదిట్టంగా, ప్రభుత్వం సూటిగా అమలు చేయాలని.. ఆదివారం ఖమ్మం నగరంలో పీడిఎస్ యు., పిఓ డబ్ల్యు సంఘాలు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా పిఓ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ చట్టాన్ని రూపొందించాలని. ఫీజులను విచ్చలు విడిగా దోపిడీకి పాలు పడుతున్న ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు చేపట్టాలని.. తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి సమానమైన విద్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వైపుగా కృషి చేయాలని. విద్యను వ్యాపార వైపుగా మలుపుతున్న విద్యాసంస్థలపై ప్రభుత్వ నిగా పెట్టి ఫీజుల నియంత్ర చట్టాన్ని పూర్తిగా వారిపై అమలు చేయాలని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థులకు, వారి చదువులకు ఎటువంటి సమస్యలు లేకుండా వాళ్ల చదువులు సాగుతాయని అన్నారు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజులను నియంత్రిస్తూ ఒక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు. పిఓ డబ్ల్యు సంఘాలు ఖమ్మం నగరంలో ఉన్న నూతన బస్టాండ్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సామాజిక ప్రజలందరినీ మద్దతు కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, జిల్లా నాయకులు సురేష్, మురళీకృష్ణ, హరి, విష్ణు, భరత్, తదితర నాయకులు పాల్గొన్నారు ..

## తల్లాడ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద బాలికలకు రెండు సైకిల్స్ వితరణ...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు రెండు సైకిళ్ళు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ గుడిపల్లి నిత్య, గుడిపల్లి కేతన సిరి ఇద్దరికీ రెండు సైకిల్స్ మన గవర్నర్ రేపాల మదన్ మోహన్ స్పాన్సర్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద మహిళలకు సైకిల్ స్పాన్సర్ చేసిన మన ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంతో మందికి ఇంకా సహాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, గుడిపల్లి బాలకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

## నూతన సుడా చైర్మన్ దుర్గ ప్రసాద్ ప్రమాణస్వీకారానికి సభకు జండా ఊపి ప్రారంభించినజిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. కాపా మురళీకృష్ణ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 వైరా (అక్షరం న్యూస్)

జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. కాపా మురళీకృష్ణ 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో, ఖమ్మంలో నిర్వహించనున్న దుర్గాప్రసాద్ అభినందన సభకు కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా బస్సులో బయలుదేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నినాదాలతో ఉత్సాహ భరిత వాతావరణాన్ని హోరెత్తించారు. దుర్గాప్రసాద్ సేవలను కొనియాడుతూ, సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 150 కార్లు ర్యాలీ..

- పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అభినందన సభకు జండా ఊపి ప్రారంభించిన..
- ఎమ్మెల్యే రామదాసు నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24/ వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మం సుడా చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 150 కార్లు ర్యాలీ తో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అభినందన సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కు ఖమ్మం సుడా చైర్మన్గా నియమించటం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తున్నారని అన్నారు పువాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఒక ఎంపీ స్థానం గెలుపొందేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపునిస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సేలం చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కాప మురళీకృష్ణ దొడ్డ పుల్లయ్య పమ్మీ అశోక్,పనితీ శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, వీరంశెట్టి సీతారాములు, పనితి సైదులు , లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దాసరి దానియేల్, మచ్చ బుజ్జి, పొదిలి హరినాథ్, కొల్లి రమేష్ , బీడీకే రత్నం, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చవద్దని

# గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- యాసంగి ధాన్యం కొనుగోళ్లనుసమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కు అభినందనలు..
- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి..
- ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయి..
- గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు..
- మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తి చేయాలి...
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి పాల్గొన్న డిప్యూటీ సిఎం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృతఅవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు.

### డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ

యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా కొనుగోలు నిర్వహించిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేశారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 1,23,560 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, అందులో 1,12,922 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, మరో 16 వేల టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధి లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం కూడా వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామంలో పంట అవశేషాలను కాల్చకుండా టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ. మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.




### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ

మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలోని బల్లెపల్లి ఒకటోవ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగుల రాధాకృష్ణ కుమారుని వివాహము ఇటీవల జరిగిన సందర్భంగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహుకరించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఉమ్మనేని కృష్ణ, మొగిలిచర్ల సైదులు, చల్ల రామకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరుమున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు ఎం.ఏ. ఇంతియాజ్ ఇర్ఫాన్ఇక్బాల్ కు ఆత్మీయ సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 24 : అక్షరం న్యూస్ –: ఆదివారం రోజున ఆలేరు పురపాలక సంఘం కో–ఆప్షన్ సభ్యురాలు ఏం.ఏ. ఇంతియాజ్ ఇర్ఫాన్ఇక్బాల్ ను ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఐ.ఎన్.టి.యు.సి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా భుజాన వేసుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం.ఏ ఇక్బాల్ సతీమణి ఇంతియాజ్ ఇర్ఫాన్ కి కో–ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ఆలేరు శాసనసభ్యులు బీర్ల. ఐలయ్య కు, సి.పి.ఏం పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్ముందు ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు..

## పరిశుద్ధాత్మ దిగివచ్చిన దినమే పెంతెకొస్తు పండుగ..

- పెంతెకొస్తు పండుగ దినమున ధర్మశాస్త్రం ఆమోదించబడింది ..
- అసెంబ్లీ ఆఫ్ యావె మినిస్ట్రీ పాస్టర్ పాలడుగు రత్నపాల్.



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

పరిశుద్ధాత్మ దిగివచ్చిన దినమే పెంతెకొస్తు పండుగ అని, పెంతెకొస్తు పండుగ దినమున ధర్మశాస్త్రం ఆమోదించబడిందని ఈ పండుగను పరిశుద్ధ గ్రంథం బైబిల్ నందు ప్రవక్తలు, యాషువ మెస్సీయ, అపోస్తులలు పాటించారని, విశ్వాసమున్న ప్రతిఒక్కరూ ఈ పండుగను ఆచరించాలని, ఇది 'ఆజ్ఞ' అని అసెంబ్లీ ఆఫ్ యావె మినిస్ట్రీ పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరంలోని రమణగుట్ట యావె సమాజ ప్రార్థన మందిరంలో ఆదివారం పెంతెకొస్తు పండుగ(వారముల పండుగ)ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ పాలడుగు రత్నపాల్ బైబిల్ గ్రంథాన్ని బోదిస్తూ.. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని విశ్రాంతిదినమును(సబ్బాత్), నెలపొడుపు దినము, పండుగలు ఎలోహిం (దేవుని) కట్టడులని, బైబిల్ ను నమ్మి విశ్వసించేవారందరూ తప్పకుండా ఆచరించాలని బోధించారు. బైబిల్ పండుగలలో పెంతెకొస్తు (ప్రథమ ఫలాల) పండుగ ప్రత్యేకమైనదన్నారు. ఈ పండుగ దినమున పరిశుద్ధాత్మ దిగివచ్చినదని, అలాగే ధర్మశాస్త్రము ఆమోదించబడిందని లేఖనాలు తెలియజేస్తున్నాయన్నారు. లేఖనాలైన లేవీయాకాండం 23 : 11, 16, ద్వితియోపదేశకాండము 16 : 16, అపోస్తుల కార్యములు 2 : 1 లలో స్పష్టం చేస్తున్నాయన్నారు. తెలుగు భాషతో పాటు, ఇంగ్లీషు, హిబ్రూ, గ్రీకు తదితర బాషలలో బైబిల్ గ్రంథాన్ని ప్రామాణికంగా తీసుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో నిష్ఠగా పఠనం చేస్తేనే దినాలు, విశ్రాంతిదినము(సబ్బాత్), పండుగలు, ధర్మశాస్త్రమును ఎలోహిం(దేవుడు) శాస్త్రీయంగా వాస్తవాన్ని బయలుపర్చుతాడని బోధించారు.

ఈ పండుగ సందర్భంగా వాయిద్యాలతో యావె, యాషువ మెస్సీయ గీతాలను విశ్వాసులు, యువకులు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాడి ఆనందింపజేశారు. అనంతరం పరమతండ్రి యావె అంటూ యాషువ మెస్సీయ పేరున ప్రార్థనలు జరిపారు. ఈ పండుగ పరిశుద్ధ బైబిల్ గ్రంథం అంతటిలో పాత నిబంధనలో 49 సార్లు, క్రొత్త నిబంధనలో 3 సార్లు మొత్తంగా 52 సార్లు వ్రాయబడిందన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెం. 9989841107 సంప్రదించండి. ఈ కార్యక్రమంలో సువార్త సహకారులు మోదుగు మోషే, అంబోజి జీవరత్నం, వడ్లమూడి ప్రశాంత్, బి. పౌలు (రూప్లాల్), పాలడుగు జీవన్, సామేలు, కొరకొప్పుల దేవిడ్, గద్దం ఏబేలు, మోదుగు దానియేలు, రోహిత్, ఐజెక్, రామ్ స్నేహిత్, ప్రిన్స్, పాలడుగు అనిత, పావని, స్వరూప, కళమ్మ, రూతు, సునీత, సుధ, ఎస్తేరు పాల్గొన్నారు.

## అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సర్పంచ్ మారెళ్ల మమత మల్లికార్జున రావు పెళ్లిరోజు వేడుకలు...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 తల్లాడ (అక్షరం న్యూస్)

అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ల మమత మల్లికార్జునరావు దంపతుల పెళ్లిరోజు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మారెళ్ళ మమత మల్లికార్జున రావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు . ఇలాంటి పెళ్లి రోజులు ఎన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా దీవించారు . ఈ సందర్భంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులందరికీ మమత దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడ్ల కిసింది, మురా సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్, రాకేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, వార్డు మెంబర్లు, మాజీ జీ వార్డ్ మెంబర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల / ఇల్లంతకుంట / మే 24/అక్షరం న్యూస్ –:

ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేష్ కుమార్ గౌడ్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మామిడి రాజు, ఎలగందల ప్రసాద్, ఎలుక రామస్వామి, తీగల పుష్పలత, గుడిసె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రికూటేశ్వర ఆలయాన్ని సందర్శించిన దత్తసాయి క్షేత్రం ప్రతినిధులు

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన బండారి రత్నాకర్, పెద్ది సూర్యప్రకాష్..**
- **అతిథులను ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ..**




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 24/అక్షరం న్యూస్–:

హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని చారిత్రాత్మక ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీత్రికూటేశ్వర ఆలయాన్ని దత్తసాయి క్షేత్రం ప్రతినిధులు ఆదివారం సందర్శించారు. దత్తసాయి క్షేత్రం చైర్మన్ బండారి రత్నాకర్, గౌరవ అధ్యక్షులు పెద్ది సూర్య ప్రకాష్ ఆలయానికి విచ్చేయగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో గర్భాలయ స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను, క్షేత్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను దత్తసాయి క్షేత్ర నిర్వాహకులు టిటిడిఎస్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక భావన పెంపొందేలా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ టీటీడీఎస్ ఆలయ కమిటీ చేస్తున్న కృషిని వారు ఈ సందర్భంగా అభినందించారు. పూజా కార్యక్రమాల అనంతరం త్రికూటేశ్వర ఆలయ ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విచ్చేసిన అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దత్తసాయి క్షేత్రం ట్రస్ట్ కమిటీ సభ్యులు సిరిపురం లింగమూర్తి, సాయినగర్ సర్పంచ్ మేకల వెంకన్న, బల్లు రమేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు దేవరాజు సురేష్, హింగే తిరుప, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /మే24/అక్షరంన్యూస్ : వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని కట్టుకున్న భర్తను ప్రి యుడితో కలిసి భార్య హత్య చేసి పూడ్చి పెట్టిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయ ణఖేడ్ డివిజన్ కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సంగారెడ్డి జిల్లా,నారాయణఖేడ్ మండలం, గంగా పూర్ గ్రామానికి చెందిన ముత్యంరెడ్డికి మ నూర్ గ్రామానికి చెందిన కల్పనా అనే యు వతితో కొన్నాళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కల్పన నారాయణ ఖేడ్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో నర్సు గాపనిచేస్తుంది. అయితే కొన్నాళ్లు సాఫీగా సాగిన వీళ్ళ కాపురంలోకి మూడో వ్యక్తి ప్ర వేశించాడు. మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన చింటూ(పండరి )అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది కాస్త అక్ర మ సంబంధానికి దారి తీసింది. తమ బం ధానికి అడ్డుగా ఏర్పడిన భర్త ముత్యంరెడ్డి నీ అడ్డు







తొలగించుకోవాలని ప్రియుడైన చింటుతో కలిసి పథకాన్ని రచించింది. ప థకం ప్రకారం ప్రియుడు చింటూ (పండరి) తో కలిసి భర్తనుహత్యచేసి మృత దేహాన్ని ఎల్గోయి గ్రామ శివారులో జెసిబి సహాయం తో పూడ్చిపెట్టింది. అనంతరం ఎవరికి అను మానం రాకుండా తన భర్త కనిపించడం లేదంటూనారాయణఖేడ్ పోలీసులకుఫిర్యాదుచేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు మొదలు పెట్టారు. దర్యా ప్తులో భాగంగా పోలీసులకు కల్పన పైనే అ నుమానం కల్గింది. దీంతో ఆ దిశగా విచార ణ మొదలు పెట్టిన పోలీసులు తమదైన శై లిలో విచారించగా ఇద్దరు నేరాన్ని ఒప్పుకు న్నారు. పోలీసులు వెంటనే మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ప్రదేశానికి చేరుకొని మృతదే హాన్ని బయటకి తీసిపోస్టుమార్టంనిర్వహించారు. అనంతరం ఇద్దరు నిందితులను అ దుపులోకి తీసుకొని కేసునమోదు చేశారు. ప్రియుడితో కలిసి భర్తనుహత్యచేసితొమ్మి ది రోజులు ఏమీ తెలియనట్టు నటించినా చివరికి ప్రియుడితో పాటు కటకటాల పాలయింది.

# చింతకాని మండలంలో అభివృద్ధి పనుల జాతర..

- **కోట్లాది రూపాయల నిధులతో పలు**
- **రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన...**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూసుకుపోతున్నారు. ఆదివారం చింతకాని మండలంలో పర్యటించి, పలు గ్రామాల్లో సుమారు 17 కోట్ల రూపాయలకు పైగా అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

రవాణా సౌకర్యాల మెరుగుదలకు పెద్దపీట వేయడంతో పాటుగా ?పలు కాలనీల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని అన్నారు.



ప్రధాన అభివృద్ధి పనుల వివరాలు:

కోమట్లగూడెం – రెడ్డిగూడెం రోడ్డు:

కోమట్లగూడెం గ్రామం నుంచి రెడ్డిగూడెం (కొండవనమాల) వరకు రూ. 7 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, కోమట్లగూడెం ఎస్సీ కాలనీలో 82 లక్షలతో నిర్మించే అంతర్గత సిసి రహదారులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.



అనంతసాగర్ – రామకృష్ణాపురం రోడ్డు:

అనంతసాగర్ నుంచి రామకృష్ణాపురం – లచ్చగూడెం జడ్పీ రోడ్డు వరకు రూ. 2.80 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అనంతసాగర్ ఎస్సీ కాలనీలో రూ. 16.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.

మత్కేపల్లి – తిరుమలాపురం రెన్యువల్ రోడ్డు:

మత్కేపల్లి నుంచి తిరుమలపురం వరకు రూ. 6.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రెన్యువల్ బీటీ రోడ్డు పనులకు, మత్కేపల్లి ఎస్సీ కాలనీలో 36 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, చింతకాని తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ సంబరాలు-విజేతగా హుజురాబాద్ జట్టు

భీమదేవరపల్లి/మే 24/అక్షరం న్యూస్–:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిమండల పరిధిలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో గత నెల రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి సుమారు 35 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో హుజురాబాద్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది. పోరాడి రెండో స్థానంలో నిలిచిన హోస్ట్ టీమ్ గట్ల నర్సింగాపూర్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. మూడవ స్థానాన్ని పంజాగుట్ట తండా జట్టు కైవసం చేసుకుంది. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్థానిక ప్రముఖులు నగదు బహుమతులు



అందజేశారు. ప్రథమ బహుమతి విజేత హుజురాబాద్ జట్టుకు 20,000 నగదు బహుమతిని మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య అందజేశారు. ద్వితీయ బహుమతి గట్ల నర్సింగాపూర్ జట్టుకు 10,000 నగదు బహుమతిని స్వర్ణలత అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన పంజాగుట్ట తండా జట్టుకు 5,000 నగదు బహుమతిని కాసనకొట్టు సాయిరాం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. గత నెల రోజులుగా క్రీడాకారులు క్రమశిక్షణతో, క్రీడా స్ఫూర్తితో ఆడటం అభినందనీయమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ముగింపు కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేత జట్లను అభినందించారు. టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# మధు హత్య కేసులో కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నం..



- విచారణను ప్రభావితం చేసేందుకే జగదీశ్ రెడ్డి ఆరోపణలు..
- డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య తీవ్ర విమర్శలు..

సూర్యాపేట మే 24(అక్షరం న్యూస్ ):

టీఆర్ఎస్ నాయకుడు చింతలపాటి మధు హత్య కేసుతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, రాజకీయ ప్రయోజనాల కోసమే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య మండిపడ్డారు. విచారణ కొనసాగుతున్న సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హత్యా రాజకీయాల గురించి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడడం "దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా" ఉందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల్లో చౌకబారు రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.మధు హత్య పాత కక్షలతో జరిగిందా, వ్యక్తిగత విభేదాల కారణంగానా జరిగిందా అనే విషయం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉందని, విచారణ పూర్తికాకముందే కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం సరికాదన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విచారణ అధికారిలా వ్యవహరించడం ద్వారా కేసును ప్రభావితం చేయాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదని గుడిపాటి నర్సయ్య స్పష్టం చేశారు. దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, రాజకీయ కక్షసాధింపులు తమ సంస్కృతి కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడానికి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. మధు హత్య కేసులో నిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని, అప్పటివరకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్ష నాయకులకు సూచించారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై లేదా పార్టీపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి నాయకుడు తన మాటలకు బాధ్యత వహించాలని, రాజకీయాల్లో విలువలు పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేని శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, మద్దెబోయిన శ్రీనివాస్, గడ్డం వెంకన్న, పడిదల రవి, అక్కేనపల్లి జానయ్య, అన్నమయ్య రాము, నరేందర్ నాయుడు, కోడి వెంకటయ్య, బొప్పాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధుడి మృతి



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 24/అక్షరం న్యూస్–:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని నూతన గ్రామపంచాయతీ గాంధీనగర్‌లో వడదెబ్బకు గురై ఓ వృద్ధుడు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్ గ్రామానికి చెందిన తూముల రాజయ్య (68) రెండు రోజుల క్రితం తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురయ్యారు. అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో రాజయ్య మృతి చెందినట్లు ఆయన కుమారుడు ప్రవీణ్ కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు.మృతుడు రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికే కొన్ని సంవత్సరాల క్రితం రాజయ్య భార్య మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పుడు కుటుంబానికి అండగా ఉన్న రాజయ్య కూడా మృతి చెందడంతో కుమారుడు ప్రవీణ్ తీవ్ర విషాదంలో మునిగిపోయాడు.రాజయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మృతుడి కుమారుడు ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు.రాజయ్య మృతితో గాంధీనగర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 24/ అక్షరం న్యూస్ –:

మందమర్రి మార్కెట్ లో ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా అంబలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ మెంబర్ గుడ్ల రమేష్ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు లక్ష్మి లక్ష్మయ్య దంపతుల పేరుపై సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్, అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బిదునూరి శంకర్, ఉపాధ్యక్షుడు తుంగపిండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, కోశాధికారి ఆసం కొమరయ్య, గొల్లపల్లి ఓదెలు, కరుణాకర్, కుంబులు, తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ..

- పెద్దిరెడ్డి రాజా



సూర్యాపేట మే 24(అక్షరం న్యూస్ ):

సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అల్పహార కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుములపూరి రవి డిసిసి కార్యదర్శులు నేరెళ్ల మధు, షేక్ మీరా, పోలేబోయిన లింగరాజు, గాజుల రాము, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు అనుముల పూరి రాజీవ్, జిల్లా కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్పీ రఘునాథపల్లి మండల కార్యదర్శిగా శివార్ల ఎలేందర్ నియామకం..



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 24:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ నూతన కార్యదర్శిగా మండలంలోని పత్తేషాపురం గ్రామానికి చెందిన శివార్ల ఎలేందర్ నియమితులయ్యారు. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆమోదంతో జనగామ జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం జిల్లా నాయకులతో కలిసి ఈ నియామక పత్రాన్ని ఎలేందర్‌కు అందజేశారు.. ఈ సందర్భంగా ఎలేందర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ గారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్,మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి బబ్బులు మండల అధ్యక్షులు అశోక్ శంకరి గౌడ్,జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.మండలంలో పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేస్తానని, ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతూ పార్టీ జెండాను ఎగురవేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంజిత్ పాషా ,అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వెల్ది లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 24:

మండలంలోని వెల్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్న నాటి స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయ అనురాగాలతో పలకరించుకుని, బాల్యంలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందభరితంగా గడిపారు. అనంతరం తమకు విద్యా బోధన చేసిన అనాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్వి.గంగాధర్, రావుల పద్మజ, పరమేశ్వర్, పూర్వ విద్యార్థులు రాసమల్ల శారద, లింగంపల్లి సురేందర్, ముత్యాల నర్సయ్య. దర్శనాల రవి. చెరుకు సత్యనారయణ, పన్నీరు సుధాకర్, నర్సింగరావు, నూనెముంతల పరుశరాములు, నకిరెడ్డి మాధవి, కె.స్వప్న, చెరుకు లక్ష్మి, సుహాసిని, సింగిరెడ్డి అశోకు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు


- పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 24/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో నివాసముండే తంగేళ్లపల్లి భాగ్యలక్ష్మి ఉదయం ఇల్లు కాలిన సంఘటన నేపథ్యంలో ఆదివారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పరామర్శించి వారి కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేసారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరి వెంట పోలు శ్రీనివాస్, బీరం శ్రీనివాస్, కొక్కుల మధు, సంపత్, వైద్యం ప్రసాద్, రమేష్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కబీర్ కోహినూర్ సమ్మాన్ అవార్డ్ గ్రహీత విద్యాసాగర్ జామి ప్రసాదరావు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 24/అక్షరం న్యూస్ –:

మంచిర్యాల జిల్లా సింగరేణి కాలరీస్ పాఠశాల, కళ్యాణిఖనిలో సీనియర్ హిందీ పండితులుగా పనిచేస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావుకు జాతీయ ప్రతిష్టాత్మక "కబీర్ కోహినూర్ సమ్మాన్" అవార్డు ఎంపికైనారు. రాజస్థాన్‌కు చెందిన అఖిల్ భారతీయ కబీర్ మఠం సద్గురు కబీర్ ఆశ్రమ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యం లో నిర్వహించనున్న 629వ కబీర్ జయంతి మహోత్సవంలో భాగంగా ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం జూన్ 28, 29, జరగనుండగా, హిందీ సాహిత్యానికి విశేష సేవలు అందించినందుకు గాను ఆయనను 5వ జాతీయ పురస్కారం "కబీర్ కోహినూర్" సమ్మాన్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మహోత్సవ కార్యక్రమంలో విద్యా, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా విద్యాసాగర్ జామి ప్రసాదరావు సంపాదకత్వంలో వెలువడిన అనేక పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, సాహితీ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# కొత్తగూడెంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం..

- టాస్ వేసి పోటీలు ప్రారంభించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీ, బాడ్మింటన్ క్లబ్ లో జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను టోర్నీ నిర్వాహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ బ్యాట్మెంటన్ ఆట వల్ల సమయస్ఫూర్తి , శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని , నేడు అవుట్ డోర్ గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ కు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి కుమార్ , ట్రెజరర్ కె. రమేష్, ప్రోగామ్ చైర్మన్ గోనేల నాని, కమిటీ సభ్యులు రాజ్ కుమార్ , జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీంపాషా, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ , ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వెంకటేష్ మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 24 :

అక్షరం న్యూస్ – : ఆలేరుకు చెందిన కాంటేకార్ వెంకటేష్ (47), అలియాస్ చిన్న వడదెబ్బతో ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన వెంకటేష్ మృతి తో ఆ కుటుంబశీ వీధిన పడింది. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఆలేరుకు చెందిన పలువురు ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వాన్ని, ఆలేరు ఎం ఎల్ ఏ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలన్న ను కోరారు.

## ఆలేరు అభివృద్ధికి నిధులు కేటాయించాలని రేవంత్ రెడ్డిని కోరిన : బాలమణి భాస్కర్



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 24 :

అక్షరం న్యూస్ –: ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ యాదగిరి గుట్ట పర్యటనలో ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ని, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని, ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 24/ అక్షరం న్యూస్ –:

మే, 25 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను న ్ వ ు రి ు ం చా ల ని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మాయం..?

- మరోసారి చెక్కుల లీకేజీ కలకలం!
- ఆస్పత్రి ఖర్చుల కోసం భూమి అమ్ముకున్న బాధితుడు..
- రెండేళ్లుగా సహాయం కోసం ఎదురు చూస్తున్న బాధిత కుటుంబం
- మంజూరైన చెక్కును మాయం చేసిన నాయకులు ఎవరు?
- సీఎంఆర్ఎఫ్ అవినీతి నేరమే కాదు.. మహాపాపం అంటున్న బాధితులు!



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే24(అక్షరం న్యూస్ )మహబూబాబాద్: కొత్తగూడ మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) నిధుల మంజూరు విషయంలో మరోసారి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి....రెండు సంవత్సరాల క్రితం మంజూరైన ఆర్థిక సహాయం ఇప్పటికీ లబ్ధిదారునికి అందలేదని బాధిత కుటుంబం ఆరోపిస్తోందిపేదల వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి పథకం అమలులో నిర్లక్ష్యమా..? లేక మరేదైనా అక్రమాలున్నాయా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయికొత్తగూడ మండలం జంగవానిగూడెం గ్రామానికి చెందిన సన్న సారయ్య రెండు సంవత్సరాల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురై ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ చికిత్స కోసం కుటుంబానికి రూ.2 లక్షల 50 వేలకుపైగా ఖర్చు అయింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు.మంత్రి సీతక్క సిఫార్సు చేసిన చెక్ ఎటుపోయిందో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క సిఫార్సుతో దరఖాస్తును పరిశీలించిన అధికారులు నాలుగు నెలల వ్యవధిలోనే ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే మంజూరైన చెక్కు ఇప్పటివరకు తమ చేతికి అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు వైద్య సహాయం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్‌ను వరంగా భావిస్తున్న వేళ, ఇలాంటి ఘటనలు పథకం అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. చెక్కు మంజూరైందని అధికారులు చెబుతుండగా, లబ్ధిదారునికి అందకపోవడం వెనుక కారణాలేమిటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఏజెన్సీ ప్రాంతాల్లో కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు...అలాగే మంజూరైన ఆర్థిక సహాయాన్ని వెంటనే లబ్ధిదారునికి అందించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం మంజూరైనప్పటికీ, రెండేళ్లుగా లబ్ధిదారునికి అందలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చెక్కు నిజంగా ఎక్కడ నిలిచిపోయింది..? ఎవరి వద్ద ఆగిపోయింది..? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.....

# జూనియర్ న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి..

- ఎంఎల్ఎ కూనంనేనిని కలిసి విన్నవించిన న్యాయవాదులు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం అర్బన్: జూనియర్ న్యాయవాదులకు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ బాధ్యులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) బాధ్యులు కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని –సాంబశివరావుకు విన్నవించారు. ఆదివారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ అధ్యక్షులు దిలీప్ చౌదరి తాళ్లూరి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా కోశాధికారి కొలికొండ శరత్బాబు తదితరులు ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు –36వేల మంది న్యాయవాదులు ఉన్నప్పటికీ తాజాగా న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు విడుదల చేసిన నోటిఫికేషన్లో కేవలం 20వేల మంది –న్యాయవాదులకు మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు ప్రకటించారని తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు బార్ కౌన్సిల్లో –నమోదు చేసుకున్న న్యాయవాదుల్లో సుమారు 15వేల మంది 35 సంవత్సరాల లోపు యువ న్యాయవాదులేనన్నారు. కెరీర్ ప్రారంభ దశలో ఉన్న వీరు అనేక ఆర్థిక వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువ న్యాయవాదులకు కూడా ఇన్సూరెన్స్ వర్తింపజేస్తే వారి కుటుంబాలకు రెండు లక్షల ఇన్సూరెన్స్తో పాటు ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో రూ.10లక్షల ఆర్థిక న ా య ్ ం ం అందుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.100 కోట్లతో మరో రూ.100 కోట్లను న్యాయవాదుల సంక్షేమం కోసం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఆ నిధులు –విడుదల కాలేదన్నారు. న్యాయవాదుల సంక్షేమ చట్ట బిల్లుపై ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావుతో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాత్రమే స్పందించారన్నారు. బిల్లు రూపకల్పన సమయంలో చాప్టర్ 2లో కార్పస్ ఫండ్ పొందుపర్చిన చట్టం రూపుదాల్చే సమయానికి ఆ చాప్టర్ను పూర్తిగా తొలగించారన్నారు. గతంలో న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్లతో పాటు ముఖ్యమంత్రి ప్రకటించిన మరో రూ.100 కోట్లను విడుదల చేసి, దానిపై వచ్చే వడ్డీని కూడా వెంటనే అందుబాటులోకి తీసుకువస్తే మిగిలిన 15,500 మంది –న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించవచ్చునని ఎంఎల్ఎ కూనంనేనికి విన్నవించారు.

**ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం : కూనంనేని**

=జూనియర్ న్యాయవాదుల ఇన్సూరెన్స్ సమస్యతో పాటు న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్ల అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తానని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమ చట్టం సందర్భంగా ఈ అంశాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించానని, కార్పస్ ఫండ్ విషయాన్ని మరో సారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) నగర కార్యదర్శి ముమ్మడి సతీష్, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల రక్షణకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు అండగా ఉంటాం.
- సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు, బాధ్యతలు అత్యంత కీలకమైనవి.
- యాజమాన్యాల తీరు మారాలి, శ్రమకు తగ్గ ప్రతిఫలం అందించాలి.
- నిష్పక్షపాత వైఖరితోనే జర్నలిజం విలువలు కాపాడబడతాయి.
- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి.
- వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ జర్నలిస్టులు సాహసోపేతంగా పనిచేస్తున్నారు.
- క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరుల భద్రతకు పెద్దపీట వేయాలి.
- ఐక్యతతోనే జర్నలిస్టుల హక్కుల సాధన సాధ్యమవుతుంది.
- ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టులు ఫోర్త్ ఎస్టేట్‌గా తమ పాత్రను సమర్థవంతంగా పోషించాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.







భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మే 24 / అక్షరం న్యూస్ –: జర్నలిస్టుల హక్కుల రక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తృతీయ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో ఘనంగా జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల విధులు, బాధ్యతలు అత్యంత కీలకమైనవని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఫోర్త్ ఎస్టేట్‌గా జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర అమోఘమైనదని, క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదుర్కొంటూ సాహసోపేతంగా విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. అయితే ప్రస్తుత తరుణంలో కొన్ని మీడియా యాజమాన్యాల తీరు మారాల్సిన అవసరం ఉందని, రాత్రింబవళ్లు శ్రమించే జర్నలిస్టులకు వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం, వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూలి జర్నలిస్టుల సుదీర్ఘకాల సమస్య అయిన ఇండ్ల స్థలాల అంశంపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు తాను వ్యక్తిగతంగా, పార్టీ పరంగా పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి హెల్త్ కార్డు, ఇండ్ల స్థలాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమాజంలో నిష్పక్షపాత వైఖరితో వార్తలు రాసినప్పుడే జర్నలిజం విలువలు కాపాడబడతాయని, వృత్తిపరమైన బాధ్యతను విస్మరించవద్దని సూచించారు. జర్నలిస్టులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని, అప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు.

## భూపోరాటాల యోధుడు నల్లమల గిరిప్రసాద్

- పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ధీశాలి.
- నేటి తరం కమ్యూనిస్టులకు ఆయన జీవితం ఒక దిక్సూచి.
- గిరిప్రసాద్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి.
- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా గిరిప్రసాద్ 29వ వర్ధంతి.
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మే 24 అక్షరం న్యూస్ –:

భూపోరాటాల యోధుడు నల్లమల గిరిప్రసాద్ అని, ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతిని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో గిరిప్రసాద్ పోషించిన పాత్ర అజరామరమైనదన్నారు. తన ఉన్నత విద్యను, ఆస్తులను వదిలి సమాజ శ్రేయస్సు కోసం, పేద ప్రజల భూమి హక్కుల కోసం లక్షలాది ఎకరాలను పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తూ ఎనలేని అభివృద్ధిని సాధించారని, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి అని కొనియాడారు. పోలీసుల కాల్పుల్లో అయన ఒంటిపై పడిన మచ్చ మినహా ఎలాంటి మచ్చ లేని కమ్యూనిస్టు నొదుదని కొనియాడారు. ప్రస్తుత తరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, నాయకులు మాతంగి లింగయ్య, పి సత్యనారాయణ చారి, షాహీన్, కైసర్, జలీల్, మిర్యాల రాము, చోటు షరీఫ్, బాజోజు రవి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- 146 యూనిట్ల రక్త సేకరణ, రక్తదానానికి కదిలిన కామారెడ్డి యువత
- హెల్మెట్లను అందజేసి అభినందించిన పట్ట ణ సీఐ: నరహరి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 24/అక్షరం న్యూస్:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆది త్య హాస్పిటల్ సహకారంతో,కామారెడ్డి రక్త దాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫె డరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొ సైటీ సంయుక్తంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకోసం నిర్వహిం చిన మెగా రక్తదాన శిబిరం విజయవంత మైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ , రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బా లు,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారు తి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన కామారెడ్డి పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ నరహరి మాట్లాడుతూ చిన్న పి ల్లల ప్రాణాలను కాపాడడం కోసం ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులుచిలువేరిమారు తి,డాక్టర్ అజయ్ పేరాల,డాక్టర్ ఎన్ బాలు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభి నందనీయమని అన్నారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవ గాహన కల్పించాలనే ఉద్దేశంతో ఖర్చుకు వె నకడుగు వేయకుండా హెల్మెట్లను అందజే యడం సామాజిక బాధ్యతకు నిదర్శనమ ని అన్నారు.యువత రక్త దానం చేయడాని కి ముందుకు రావాలని,రక్తదానంపట్ల ఉన్న అపోహలను విడనాడి సమాజ హితం కొర కుముందుకు రావాలనిఅన్నారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రాలతో పా టు హెల్మెట్లను బహుకరించారు.ఈ కార్యక్ర మంలో నిర్వాహకులు డాక్టర్ నీలబాలు, చి లువేరి మారుతి,డాక్టర్ అజయ్ పేరాల, కా మారెడ్డి రక్తదాతల సమూహఅధ్యక్షుడు జ మీల్ అహ్మద్,జిల్లా అధ్యక్షుడుఎర్రంచంద్రశే ఖర్,ప్రధాన కార్యదర్శి దొంతిసుధాకర్, కోశా ధికారి కస్వ వెంకటేష్, మహిళా విభాగం ప్ర ధాన కార్యదర్శి చిలువేరి శ్రీదేవి,కోశాధికారి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ సభ్యులు డాక్టర్ జైపాల్ రెడ్డి ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,అనంతులఅఖిల్,మందు లరామచంద్రం,బట్టుబరద్వాజ్,వంశీ,తలసే మియాబ్లడ్ బ్యాంక్ సభ్యులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.
- మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మే 24 / అక్షరం న్యూస్ –:

పంట అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ



యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్ధవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు .ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.



లిమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూలి మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు .మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం

- టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా రత్నం. కార్యదర్శి, కోషాధికారిగా రమేష్, శ్రీనివాసరావు.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మే 24 / అక్షరం న్యూస్ –:

టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులుగా రత్నం, ప్రధాన కార్యదర్శిగా జునుమాల రమేష్, కోషాధికారిగా శీమకుర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా 3వ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా మహాసభఆమోదించింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు సాగిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల విలేకరుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రతీ మూడు నెలలకు ఓ సారి కమిటీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు వృత్తి నైపుణ్యాన్ని మరింతగా మెరుగువురుచుకునేందుకు సెమినార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో యూనియన్ బలోపేతానికి కలిసికట్టుగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కోశాధికారితో పాటు తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామ్నారాయణ, జర్నలిస్టు నాయకులు వేణు, వెంకట్రావు. ఏనుగు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్తో పాటు జిల్లాలోని జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఎన్నిక: ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని కూడా ఈసందర్భంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆర్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా జి నాగచంద్ర, కోషాధికారిగా ఎన్ రాజేష్ తో పాటు ఉపాధ్యక్షులుగా ప్రభుదాస్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా టి రవికుమార్, శ్రీహరితో పాటు మరో 13 మందిని ఇసి మెంబర్లా ఎనుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.





## కరకగూడెం మండలంలో వడదెబ్బతో వృద్ధురాలు మృతి..!

కరకగూడెం, మే24 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో వడదెబ్బకు ఓ వృద్ధురాలు మృతి చెందింది. తాటిగూడెం గ్రామానికి చెందిన నడ్డి భద్రమ్మ (71) ఎండ తీవ్రతకు తట్టుకోలేక అస్వస్థతకు గురైంది. వెంటనే ఆస్పత్రికి తరలించినా అప్పటికే ఆమె మరణించిందని వైద్యులు తెలిపారు.

తాటిగూడెం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నడ్డి భద్రమ్మ (71) గత కొద్దిరోజులుగా దంచి కొడుతున్న ఎండల తాకిడికి తట్టుకోలేకపోయింది. వడదెబ్బ కారణంగా ఆదివారం సాయంత్రం ఆమె అస్వస్థకు గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉన్నట్టుండి భద్రమ్మ సొమ్మసిల్లి కింద పడిపోయింది. కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, కుటుంబ తను మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించారు. మృతురాలికి భర్త కన్నయ్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



## వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు..



దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో డీహైడ్రేషన్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామంది రోజంతా నీళ్లు తాగుతున్నప్పటికీ శరీరంలో నీటి కొరత లక్షణాలు కనిపిస్తూనే ఉంటాయని చెబుతున్నారు. ముఖ్యంగా వేసవిలో అధిక చెమట వల్ల శరీరం నుంచి నీటితో పాటు అవసరమైన ఖనిజాలు కూడా బయటకు వెళ్లిపోతాయి. దీంతో కేవలం నీరు తాగడం సరిపోకపోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో తగినంత ద్రవాలు లేకపోతే మొదట కనిపించే లక్షణాల్లో అలసట ఒకటి. సరైన విశ్రాంతి తీసుకున్నప్పటికీ రోజంతా బలహీనంగా, నీరసంగా అనిపిస్తే అది డీహైడ్రేషన్ సంకేతంగా భావించాల్సి ఉంటుంది. శరీరంలో నీటి స్థాయిలు తగ్గిపోతే రక్తప్రసరణ మందగించి, ఆక్సిజన్, పోషకాలు శరీర భాగాలకు సరిగ్గా చేరవు. దీంతో శక్తి తగ్గి అలసట పెరుగుతుంది.

### తరచూ తలనొప్పి వస్తుంటే..

వేసవిలో తరచూ తలనొప్పి రావడం కూడా డీహైడ్రేషన్‌కు సంకేతమని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ద్రవ సమతుల్యత దెబ్బతింటే రక్తప్రసరణలో మార్పులు వచ్చి తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు తిరిగిన తర్వాత వచ్చే తలనొప్పిని నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు. మూత్రం గాఢ పసుపు రంగులో కనిపించడం లేదా సాధారణం కంటే తక్కువసార్లు మూత్ర విసర్జన జరగడం కూడా శరీరంలో నీటి కొరతకు సూచనగా భావించాలి. శరీరం నీటిని ఆదా చేసేందుకు ప్రయత్నించే సమయంలో మూత్రం మరింత కేంద్రీకృతమై ముదురు రంగులో కనిపిస్తుంది. నిపుణుల ప్రకారం మూత్రం రంగు ద్వారా శరీర హైడ్రేషన్ స్థాయిని సులభంగా అంచనా వేయవచ్చు. ఏకాగ్రత తగ్గడం, మతిమరుపు, మెదడు మందగించినట్టు అనిపించడం కూడా డీహైడ్రేషన్ వల్ల కలిగే సమస్యలలో ఒకటి. శరీరంలో నీటి శాతం స్వల్పంగా తగ్గినా మెదడు పనితీరుపై ప్రభావం పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బంది, స్పందన మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### నీళ్లు తాగుతున్నా దాహంగా ఉంటే..

చాలా నీళ్లు తాగుతున్నప్పటికీ దాహంగా అనిపించడం లేదా శరీరంలో బలహీనత తగ్గకపోవడం కూడా ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయి. వేసవిలో చెమట ద్వారా సోడియం, పొటాషియం వంటి ఖనిజాలు బయటకు వెళ్లిపోతాయి. కేవలం నీరు తాగడం వల్ల ఇవి తిరిగి భర్తీ కావు. అందుకే కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ వంటి ఎలక్ట్రోలైట్ పానీయాలను కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తీవ్రమైన ఎండల సమయంలో శరీరం చెమట ద్వారా ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో నీరు, ఖనిజాలను వేగంగా కోల్పోతుంది. ఇవి సకాలంలో భర్తీ కాకపోతే డీహైడ్రేషన్ సమస్య క్రమంగా తీవ్రమవుతుంది. నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### ఆహారంపైనా దృష్టి అవసరం..

వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నీటితోపాటు ఆహారంపైనా దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. దోసకాయ, టమాటాలు, లెట్యూస్ వంటి నీటి శాతం అధికంగా ఉండే కూరగాయలు తీసుకోవాలని చెబుతున్నారు. పుచ్చకాయ, తర్బూజా వంటి పండ్లు శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడతాయని పేర్కొంటున్నారు. నారింజలు ఎలక్ట్రోలైట్ సమతుల్యతకు ఉపయోగపడతాయని, ద్రాక్ష శరీరానికి తేమను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. అలాగే కార్బొనేటెడ్ శీతల పానీయాలు, అధిక చక్కెర కలిగిన డ్రింక్స్‌పై ఆధారపడొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి శరీరంలో నీటి కొరతను మరింత పెంచే అవకాశం ఉందని చెబుతున్నారు. రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగడం, ఎక్కువసేపు దాహంగా ఉండకుండా చూసుకోవడం, కొబ్బరి నీరు లేదా ఓఆర్ఎస్ వంటి పానీయాలను తీసుకోవడం ద్వారా వేసవిలో డీహైడ్రేషన్ సమస్యను దూరంగా ఉంచవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- 70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన యూనియన్లో ఉండటం గర్వకారణం.
- వృత్తికి కళంకం తెచ్చే కలుపు మొక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- టియూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ.
- హక్కుల పరిరక్షణకోసం నిరంతరం పోరాడాలి.
- జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలి.
- రాష్ట్ర కార్యదర్శి రామ్నారాయణ.
- పరుదులు దాటుతున్న జర్నలిజం తీరు.
- జర్నలిస్టుల సంక్షేమానికి పాలకులు చొరవచూపాలి.
- ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు.
- ఘనంగా టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా 3వ మహాసభ.









భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మే 24 / అక్షరం న్యూస్ –: జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టియూడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. టియూడబ్ల్యూజే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ పూర్వ అధ్యక్షులు




ఇమ్మంది ఉదయ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా మృతి చెందిన జర్నలిస్టు మిత్రుల జ్ఞాపకార్థం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గలిగిన జర్నలిస్టు యూనియన్ సభ్యులుగా ఉండటం మనందరి అదృష్టమన్నారు. ఆ నాటి నుండి నేటి వరకు యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో బలమైన యూనియన్గా ఉందని, దేశంలోనే నెంబర్ వన్ సంఘంగా ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం నిరంతరం ప్రభుత్వానికి వినతులు అందిస్తూనే ఉన్నామని, ఉమ్మడి తెలుగు రాష్ట్రం వ్యాప్తంగా ఇప్పటికే 47 వేల అక్రిడేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధి అయిన జర్నలిజం వృత్తి ఎంతో పవిత్రమైందని, అలాంటి వృతి కొందరి కారణంగా దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తికే కళాంకాన్ని తెచ్చే కలుపు మొక్కల భరతం పట్టాలని చెప్పారు. సమాజాన్ని జాగృతం చేయాలనే తపన జర్నలిస్టుల మదిలో అనునిత్యం ఉండాలని, అలాంటి వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియూడబ్ల్యూజే (ఐజేయు) నిత్యం ముందడుగులో ఉంటుందని, వృత్తిలో ఎదురయ్యే ఆటుపోట్లకు జర్నలిస్టులు భయపడకుండా నిజాన్ని నిర్భయంగా బహిర్గతం చేయాలన్నారు. నానాటికి పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకుని వృత్తిలో నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవాలని సూచించారు.

### పరిరక్షణ కోసం నిరంతర పోరాటాలు చేయాలి - రామ్ రాయణ

కత్తిమీద సాములాంటిది ఇ జర్నలిస్టు వృత్తని, అలాంటి జర్నలిస్టులు సమాజ మేలుతో పాటు తమ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేయాలని టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కే రామ్నారాయణ అన్నారు. అనగారిన వర్గాల గొంతుకగా జర్నలిస్టులు ఉన్నారని, అలాంటి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల కోసం యూనియన్ తొలినాళ్ల నుండి రాజీలేని పోరాటం సాగిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నోచుకోక పోవడంతో దేశరాజధాని ఢిల్లీలోని జంతర్మంతర వద్ద మన గళం వినిపించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డితో కలిసి యూనియన్ అధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు వివరించామని, వాటి పరిష్కారానికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి సాగుతోందని, నూతనంగా ఏర్పాటైన జిల్లా కార్యవర్గం ప్రతీ మూడునెలలకోసారి సమావేశాలు , సెమినార్లు నిర్వహించుకోవాలని,



### పరుదులు దాటుతున్న జర్నలిజం తీరు - ఏనుగు వెంకటేశ్వరరావు


ఒకప్పుడు ఎంతో గౌరవప్రథమైన జర్నలిజం వృత్తి ఇప్పుడు పరుదులు దాటుతోందని, తద్వారా అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోందని టియూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మహాసభకు ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరుదులు దాటి ప్రవర్తించడం సరైంది కాదన్నారు. వార్త సేకరణ విషయంలో నేడు అనేక సవాళ్లను జర్నలిస్టులు ఎదుర్కోవాల్సి వస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో పరుదులు విధిస్తోందని, కాని ప్రభుత్వంలోని పెద్దలు ప్రజా ధనాన్ని ఎలాంటి పరుదులు లేకుండా ఇష్టాను సారంగా ఖర్చు ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయా నియోజకవర్గాల ఎంఎల్ఎలు సహకరించాలని, రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా యూనియన్ బలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు వెంకటరావు నేషనల్ కౌన్సిల్ మెంబర్ బివి రమణారెడ్డి మోబకాపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో తయారు చేసే కాఫీ రుచిగా రావడం లేదా.. అయితే వీటిపై ఓ లుక్కేయండి..

ఇంట్లో కాఫీ తయారు చేసే సమయంలో చాలామంది అంచనాలకే ఆధారపడతారు. కానీ మంచి కాఫీ రుచి రావడంలో సరైన కొలతలు చాలా కీలకమని నిపుణులు చెబుతున్నారు. కేవలం రూ.300 నుంచి రూ.500 మధ్యలో దొరికే చిన్న కిచెన్ స్కేల్ ఉపయోగిస్తే కాఫీ తయారీలో ఉండే ఊహాగానాలు పూర్తిగా తగ్గిపోతాయి. కాఫీ పొడి ఎక్కువైతే కాఫీ రుచి మరీ గట్టిగా, కొన్నిసార్లు చేదుగా మారుతుంది. అదే తక్కువైతే కాఫీ రుచి లేకుండా నీళ్లలా అనిపిస్తుంది. అందుకే కాఫీ పొడి, నీటి నిష్పత్తిని కొలిచి తయారు చేయడం వల్ల ప్రతిసారీ ఒకే రకమైన రుచి పొందవచ్చు. కొద్ది రోజులు ఇలా కొలతలతో తయారు చేస్తే తర్వాత సహజంగానే సరైన అంచనా వచ్చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. కేఫ్‌లలో కాఫీకి ఒకే రకమైన రుచి రావడానికి ప్రధాన కారణం అక్కడి బారిస్టాలు ప్రతి దశను కచ్చితంగా పాటించడమే. కాఫీ పరిమాణం, నీటి ఉష్ణోగ్రత, తయారీ సమయం వంటి అంశాలను నిరంతరం గమనిస్తూ ఉంటారు. ఇంట్లో కూడా కనీసం సాధారణ స్థాయిలో ఈ పద్ధతులను పాటిస్తే కేఫ్ కాఫీకి దగ్గరగా రుచి పొందవచ్చని చెబుతున్నారు.

### గాలి, తేమ, వేడి, వెలుతురు శత్రువులు..

కాఫీని నిల్వ చేసే విధానం కూడా రుచిపై ప్రభావం చూపుతుంది. గాలి, తేమ, వేడి, వెలుతురు కాఫీకి ప్రధాన శత్రువులుగా భావిస్తారు. కాఫీని కొనుగోలు చేసిన టిన్ లేదా ప్యాకెట్‌లో కొద్ది రోజుల పాటు ఉంచవచ్చు. అయితే ప్యాకెట్ ఓపెన్ చేసిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేయడం మంచిదని సూచిస్తున్నారు. స్టవ్ దగ్గర లేదా నేరుగా సూర్యకాంతి పడే ప్రదేశాల్లో కాఫీని ఉంచకూడదు. అలాగే ఫ్రిజ్ లేదా ఫ్రీజర్‌లో నిల్వ చేయడం కూడా మంచిది కాదు. ఉష్ణోగ్రతల మార్పుల వల్ల తేమ ఏర్పడి కాఫీ గింజల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. సెరామిక్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైన చిన్న ఎయిర్‌టైట్ డబ్బాలు కాఫీ తాజాదనాన్ని ఎక్కువకాలం నిల్వ ఉంచడంలో సహాయపడతాయి. ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడం కంటే చిన్న పరిమాణాల్లో తరచూ కొనడం మంచిది. ఉదాహరణకు మూడు వారాల్లో ఉపయోగించే 250 గ్రాముల కాఫీ, రెండు నెలలు వాడే 500 గ్రాముల కాఫీ కంటే మెరుగైన రుచి ఇస్తుంది.



### ఖరీదైన మెషీన్లతో పనిలేదు..

గత దశాబ్దంలో భారత్‌లో కాఫీ మార్కెట్ భారీగా అభివృద్ధి చెందిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మంచి నాణ్యత గల కాఫీ గింజలు, పరికరాలు, తయారీపై సమాచారం సులభంగా అందుబాటులోకి వచ్చాయి. మంచి కాఫీ కోసం ఖరీదైన మెషీన్లు అవసరం లేదు. సరైన అలవాట్లు ఉంటే ఇంట్లోనే అద్భుతమైన కాఫీ తయారు చేయవచ్చు. తాజా కాఫీ గింజలు, సరైన గ్రైండ్, తగిన ఉష్ణోగ్రతలో నీరు, సులభమైన తయారీ విధానం, కొలతల్లో స్థిరత్వం, సరైన నిల్వ పద్ధతి వంటి ఆరు అంశాలు ఉదయపు కాఫీ రుచిని పూర్తిగా మార్చగలవు. కేఫ్ అనుభవానికి అసలు కారణం ఖరీదైన పరికరాలు కాదు, ప్రతి దశలో చూపే శ్రద్ధేనని పేర్కొంటున్నారు.

## భారత్ మ్యాచ్‌కు ప్రాధాన్యం ఇవ్వం.. ఎందుకంటే..!




ఐసీసీ టోర్నమెంట్ ఏదైనా భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజే వేరు. పురుషుల జట్టైనా, మహిళల టీమైనా నువ్వానేనా అంటూ తలపడడం అభిమానులకు భలే కిక్కిస్తుంది. ఈసారి మహిళల టీ20 ప్రపంచకప్‌లో మరోసారి దాయాదులు తాడోపేడో తేల్చుకోనున్నాయి. లీగ్ దశలో చిరకాల మ్యాచ్ గురించి పాక్ కెప్టెన్ ఫాతిమా సనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అందరూ ఊహిస్తున్నట్టు ఇండియాతో మ్యాచ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వబోవని ఫాతిమా పేర్కొంది. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా పాకిస్థాన్ జట్టు లాహోర్‌లో శిక్షణ శిబిరంలో బిజీగా ఉంది. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో జరుగనున్న మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవుతున్నారు? అని కెప్టెన్ సనా ఫాతిమాను మీడియా ప్రశ్నించగా ఆమె 'అదేం లేదు.. ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం లేదు' అని చెప్పింది. మేము ప్రపంచకప్ కోసం బాగా సన్నద్ధమయ్యాం.వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ ముఖ్యమే. టీ20 ఫార్మాట్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. అందుకని మేము ఒక మ్యాచ్ కోసం ప్రత్యేకంగా సిద్దమవ్వడం లేదు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. దేవుడి ఆశీర్వాదంతో మేము మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నాం అని ఫాతిమా వెల్లడించింది.

### భారత్ 13సార్లు

ఇటీవలే స్వదేశంలో జింబాబ్వేను వైట్‌వాష్ చేసిన పాకిస్థాన్ ప్రపంచకప్ పోటీలకు ఆత్మవిశ్వాసంతో రానుంది. కెప్టెన్ ఫాతిమా 15 బంతుల్లోనే వేగవంతమైన అర్ధ శతకతో రికార్డు నెలకొల్పింది కూడా. వరల్డ్‌కప్ ముందు ఐర్లాండ్, వెస్టిండీస్‌తో పాక్ ముక్కోణపు సిరీస్ ఆడనుంది. జూన్ 12 నుంచి మొదలయ్యే పొట్టి కప్‌లో భారత్, పాక్ గ్రూప్ ఏలో ఉన్నాయి. లీగ్ దశలో ఇరజట్లు జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తలపడనున్నాయి. రికార్డు గమనిస్తే.. టీ20 వరల్డ్‌కప్‌లో పాక్‌పై టీమిండియాదే పైచేయి. ఇప్పటివరకూ 16 మ్యాచుల్లో భారత్ 13సార్లు దాయాదిని చిత్తు చేసింది.

## భారత అథ్లెటిక్స్ చరిత్రలో సరికొత్త సంచలనం..

### జాతీయ రికార్డు బద్దలు..!



భారత అథ్లెటిక్స్‌లో సరికొత్త సంచలనం నమోదైంది. పరుగు పందెంలో మనకు ఒక ఉసేన్ బోల్ట్ దొరికేశాడంటూ క్రీడాభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాంచీ (ఝఅఎష్ట్రఱ) వేదికగా జరుగుతున్న 2026 అథ్లెటిక్స్ ఫెడరేషన్ కప్‌లో పంజాబ్ (ూబఅఝఎ) కు చెందిన 25 ఏళ్ల గురిందర్‌వీర్ చిరుతలా పరుగెత్తాడు. పురుషుల 100 మీటర్ల ఫైనల్‌లో కేవలం 10.09 సెకన్లలోనే గమ్యాన్ని చేరి స్వర్ణ పతకాన్ని ముద్దాడాడు. సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. తన అద్భుత ప్రదర్శనతో గురిందర్‌వీర్ భారత అథ్లెటిక్స్ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించాడు. 10.10 సెకన్ల కంటే తక్కువ సమయంలో 100 మీటర్ల దూరాన్ని పూర్తి చేసిన మొట్టమొదటి భారత అథ్లెట్‌గా నిలిచాడు. రిలయన్స్ ఫౌండేషన్ తరఫున బరిలోకి దిగిన గురిందర్‌వీర్, పాత జాతీయ రికార్డును బద్దలు కొట్టి ఈ చారిత్రక విజయాన్ని అందుకున్నాడు.అద్భుతమైన టైమింగ్‌తో గురిందర్‌వీర్ 2026 కామన్వెల్త్ గేమ్స్‌కు అర్హత కూడా సాధించాడు. కామన్వెల్త్ క్రీడల అర్హత మార్క్ 10.16 సెకన్లు కాగా.. దాన్ని వీర్ సునాయాసంగా అధిగమించాడు. ఇదే ఈవెంట్‌లో అనిమేష్ కుజుర్ (10.20 సెకన్లు) రజతం గెలుచుకోగా, ప్రణవ్ గురవ్ (10.29 సెకన్లు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కాగా గురిందర్‌వీర్ విజయం భారత స్ప్రింటింగ్‌లో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోనుంది.

## హెడ్‌తో షేక్‌హ్యాండ్‌కు కోహ్లీ నో

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో శుక్రవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య సన్‌రైజర్స్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌తో ఆర్సీబీ లెజెండ్ విరాట్ కోహ్లీ గొడవ పటడం, ఆట ముగిసిన తర్వాత అతనితో కరచాలనం చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆర్‌సీబీ ఇన్నింగ్స్ సమయంలో కోహ్లీ వరుసగా రెండు ఫోర్లు బాదిన తర్వాత వీరిద్దరి మధ్య మైదానంలో మాటల యుద్ధం నడిచింది. కోహ్లీ ఆగ్రహంతో హెడ్‌కు ఏదో చెబుతుండగా, ఆతిథ్య బ్యాటర్ నవ్వుతోనే కనిపించాడు. అయితే, ఆట ముగిసిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లంతాఆనవాయితీ ప్రకారం షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకోగా.. హెడ్‌ను పట్టించుకోకుండా కోహ్లీ ముందుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విరాట్ లాంటి దిగ్గజ క్రికెటర్ ప్రత్యర్థి ఆటగాడిని అగౌరవపరచడం సరికాదని మాజీ క్రికెటర్లు, అభిమానులు అంటున్నారు.

# ముంబైపై ఘన విజయంతో ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్..

### ఢిల్లీ, పంజాబ్, కోల్‌కతా ఇంటికి ..!



పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ చివరి బెర్తును రాజస్థాన్ రాయల్స్ పట్టేసింది. ఉత్కంఠ పోరులో అదిరే ఆటతో ముంబై ఇండియన్స్‌కు చెక్ పెట్టిన రాజస్థాన్.. ఎలిమినేటర్ ఆడాలనుకున్న పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఇంటికి పంపింది. వాంఖడేలో జోఫ్రా ఆర్చర్(32, 3-17) ఆల్‌రౌండ్ షోతో ముంబై బెంబేలెత్తిపోయింది. భారీ ఛేదనలో సూర్యకుమార్ యాదవ్(60) ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్‌ను రాజస్థాన్ ఢీకొట్టనుంది.

చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సమిష్టి కృషితో ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. గెలిస్తేనే ఎలిమినేటర్ బెర్తు దక్కనున్న వేళ జోఫ్రా ఆర్చర్(32, 3-17) చెలరేగాడు.వాంఖడేలో ముంబై ఇండియన్స్ బౌలర్లను బాదేసిన అర్చర్.. అనంతరం బంతితోనూ ఆ జట్టు బ్యాటర్లను వణికించాడు. బ్రిజేష్ శర్మ(2-26), బర్గర్(2-43) కీలక వికెట్లు తీసి సహకరించగా 8వ విజయం.. 16 పాయింట్లతో రాజస్థాన్ ప్లే ఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకుంది. రాజస్థాన్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న ముంబై బ్యాటింగ్‌లో తడబడుతోంది. తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ(0)ను డకౌట్ చేసిన ఆర్చర్(3-17) తర్వాతి ఓవర్లో నమన్ ధిర్(6)ను బౌల్డ్ చేసి రెండో వికెట్ అందించాడు. బర్గర్ ఓవర్లో రికెల్టన్(12)కవర్స్‌లో వైభవ్ చేతికి చిక్కగా. 24 వద్ద మూడో వికెట్ పడింది. అనంతరం సూర్యకుమార్ యాదవ్(60)తో కలిసి తిలక్ వర్మ(3) ఇన్నింగ్స్ నిర్మించాలనుకున్నాడు. కానీ, బ్రిజేష్ అతడిని బౌల్డ్ చేయడంతో పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది ముంబై.

విల్ జాక్స్(33) జతగా సూర్య ధనాధన్ ఆడగా ముంబై స్కోర్ వంద దాటింది. అయితే.. ఐదో వికెట్‌కు 63 రన్స్ జోడించిన జాక్స్‌ను యశ్ రాజ్ ఔట్ చేయగా వస్తూనే హార్దిక్ పాండ్యా(34) రెండు సిక్సర్లతో తన ఉద్దేశాన్ని చాటాడు. గెలిపించే బాధ్య తీసుకున్న ఈ ఇద్దరూ రాజస్థాన్‌ను భయపెట్టారు. రెండో స్పెల్‌లో ఆర్చర్ మరో వికెట్ అందిస్తూ పాండ్యాను వెనక్కి పంపాడు. కార్బిన్ బాష్(2) విఫలమవ్వగా.. శార్దూల్ ఠాకూర్(10 నాటౌట్) అండతో ముంబైని గట్టెక్కించాలనుకున్న సూర్యను బర్గర్ రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ పంపడంతో రాజస్థాన్ విజయం ఖాయమైంది. చివరి ఓవర్లో 37 రన్స్ అవసరమవ్వగా శనక ఆరు పరుగులే ఇచ్చాడు. దాంతో.. 30 పరుగులతో గెలుపొందిన రాజస్థాన్ నాలుగో స్థానంతో మురిసింది.

### రాణించిన జురెల్, ఆర్చర్

ప్లే ఆఫ్స్ బెర్తును నిర్ణయించే మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు టాపార్డర్ బ్యాటర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే ముంబై ఇండియన్స్ బౌలర్లు మూడువికెట్లతో దెబ్బతీయగా.. మిడిలార్డర్ సైతం తడబడింది. దంచికొట్టే ఓపెనర్లు స్వల్ప స్కోర్‌కే ఔటైన వేళ ధ్రువ్ జురెల్(38), ఆర్చర్(32)లు ఆపద్భాదంవులయ్యారు. కానీ, డెత్ ఓవర్లలో శార్దూల్(2-41) విజృంభించినా జడేజా(19 నాటౌట్) మెరుపులతో రాజస్థాన్ రెండొందలు కొట్టింది.

## మెరిసిన రాహుల్, కుల్దీప్.. చివరి పంచ్ ఢిల్లీదే..!

చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొట్టింది. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను చిత్తుగా ఓడించి విజయంతో టోర్నీని ముగించింది. రాహుల్(60) అర్ధ శతకంతో భారీ స్కోర్ కొట్టిన ఢిల్లీ.. కుల్దీప్ యాదవ్(3-29), ఎంగిడి(3-27) జోరుతో కోల్‌కతాను కట్టి చేసింది. రహానే(63) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడినా సహకరించేవాళ్లు కరువయ్యారు. పావెల్() రనౌటవ్వడంతో ఢిల్లీ 40 పరుగుల తేడాతో గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్ లీగ్ దశ ముగిసింది. డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జయభేరి మోగించడంతో కోల్‌కతా నైట్ రైడర్స్ నిరాశగా ఇంటిదారి పట్టింది. డేంజరస్ ఓపెనర్ ఫిన్ అలెన్(20)ను బౌల్డ్ చేసిన ఎంగిడి(3-27) కోల్‌కతాకు షాకిచ్చాడు. కెప్టెన్ అజింక్యా రహానే(63)తో కలిసి దంచేసిన మనీశ్ పాండే(25)ను ఎంగిడి వెనక్కి పంపాడు. సిక్సర్ బాదిన పాండే బౌండరీకి యత్నించి స్టార్క్ డైవింగ్ క్యాచ్‌కు డగౌట్ చేరాడు. అర్ధ శతకం పూర్తి చేసుకున్న రహానే.. పావెల్(29)తో కలిసి గెలుపు బాధ్యత తీసుకున్నాడు. కానీ, కుల్దీప్ యాదవ్(3-29) ఒకే ఓవర్లో రహానే, రింకూ సింగ్(0)లను ఔట్ చేసి కోల్‌కతాను కష్టాల్లోకి నెట్టాడు. అనంతరం.. పావెల్ దూకుడుగా ఆడినా రజ్వీ విసిరిన త్రోకు రనౌటవ్వగా ఢిల్లీ విజయం ఖాయమైంది. స్టార్క్() ఓవర్లో అనుకుల్ రాయ్, కార్తిక్ త్యాగీలు ఔటయ్యారు. చక్రవర్తిని ఎంగిడి చివరి వికెట్‌గా వెనక్కి పంపగా కోల్‌కతా పరిమితమైంది.



### రాహుల్ అర్ధ శతకం

ప్లే ఆఫ్స్ బెర్తు చేజారిన వేళ ఢిల్లీ క్యాపిటల్స్(ఐవశ్రీష్ణఱ ఋజూఽఖ్రీం) ఈడెన్ గార్డెన్స్‌లో భారీ స్కోర్ కొట్టింది. కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లను ఉతికేస్తూ ఓపెనర్ కేఎల్ రాహుల్(60) అర్ధ శతకంతో చెలరేగగా.. అక్షర్ పటేల్(39) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. కోల్‌కతా బౌలర్లపై విరుచుకు పడిన ఈ ద్వయం వెనుదిరిగినా.. డెత్ ఓవర్లలో మిల్లర్(28), అశుతోష్ శర్మ(18 నాటౌట్)లు దంచేశారు. ఫలితంగా కోల్‌కతాకు 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

# గైక్వాడ్ పై భారీ జరిమానా

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రయాణం చేదు జ్ఞాపకంతో ముగిసింది. గురువారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ లో శుభ్‌మన్ గిల్ టీమ్ చేతిలో 89 పరుగుల తేడాతో ఓడిపోయిన సీఎస్‌కే, ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించింది. ఈ ఘోర పరాజయం తర్వాత చెన్నై జట్టుకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మరో షాక్ ఇచ్చింది. మ్యాచ్ లో నిర్ణీత సమయానికి ఓవర్ల కోటాను పూర్తి చేయనందుకు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రూ. 24 లక్షల భారీ జరిమానా విధించింది. ఈ సీజన్ లో చెన్నై జట్టుకు ఇది రెండో తప్పు కావడంతో కెప్టెన్‌తో పాటు ప్లేయింగ్ ఎలెవన్ లోని మిగతా ఆటగాళ్లందరిపైనా పెనాల్టీ పడింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ 66 లో ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనను సీఎస్‌కే ఉల్లంఘించింది. అంతకుముందు లీగ్ లోని 18వ మ్యాచ్ లో కూడా ఈ టీమ్ ఇదే తప్పు చేసింది. రెండోసారి నిబంధనలు అతిక్రమించినందుకు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రూ. 24 లక్షల ఫైన్ విధించగా, మ్యాచ్ ఆడిన మిగిలిన టీమ్ మెంబర్స్ అందరికీ, ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా ఒక్కొక్కరికి రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం (ఏది తక్కువైతే అది) జరిమానాగా ప్రకటించారు. ఈ మేరకు ఐపీఎల్ యాజమాన్యం అధికారిక ప్రకటన విడుదల చేసింది.ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 230 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేజ్ చేసే క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ లైనప్ పూర్తిగా విఫలమైంది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ పరుగులేమీ చేయకుండా గోల్డెన్ డక్‌గా అవుట్ కావడంతో జట్టు భారీ దెబ్బతింది. మిడిలార్డర్ బ్యాటర్ శివమ్ దూబే కేవలం 17 బంతుల్లో 47 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడి కాసేపు ఆశలు రేకెత్తించినా, మిగతా ప్లేయర్స్ నుండి సపోర్ట్ లభించలేదు. దీంతో చెన్నై ఘోర పరాజయాన్ని చవిచూసి టోర్నమెంట్ నుండి అవుట్ అయింది.ఈ పరాజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఈ ఏడాది లీగ్ నుండి నిష్క్రమించింది. లెజెండరీ ప్లేయర్ ఎంఎస్ ధోనీ భవిష్యత్తుపై ఇంకా స్పష్టత రాని తరుణంలో, చాలా మంది కీలక ఆటగాళ్లు తమ ఫామ్‌ను నిరూపించుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఈ ఓటమి, ప్లేఆఫ్స్ రేసు నుండి తప్పుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే ఐపీఎల్ సీజన్ నాటికి చెన్నై టీమ్ మేనేజ్‌మెంట్ జట్టులో భారీ మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. కొత్త బ్లూప్రింట్ తో జట్టును రీబిల్డ్ చేయడ



## రెజ్లర్ వినేష్ ఫొగాట్‌కు భారీ ఊరట

గత కొంతకాలం నుంచి వివాదాల్లో చిక్కుకున్న భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. మే 30 నుంచి జరగనున్న ఏషియన్ గేమ్స్ 2026 సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు మహిళా రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. వినేష్ ఫోగాట్ వంటి మహిళా రెజ్లర్లను దూరం పెట్టడానికి మాతృత్వం (తల్లి కావడం) ఒక ప్రాతిపదిక కాకుండా చట్టం చూసుకుంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఆసియా క్రీడలకు భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్దేశించిన ప్రమాణాలు వివక్షపూరితంగా ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఒక మహిళా రెజ్లర్ గర్భధారణ, ప్రసవానంతర కాలం నాటి ప్రయాణం అసాధారణమైన శారీరక సవాళ్లతో కూడి ఉంటుందనే విషయాన్ని తిరస్కరించలేమని హైకోర్టు పేర్కొంది. అయితే దీని తీవ్రతను క్రీడా రంగంలో తరచుగా గుర్తించరని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. వినేష్ ఫోగాట్ వంటి మహిళా అథ్లెట్లను దూరం పెట్టడానికి మాతృత్వం కారణం కాకూడదని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'వినేష్ ఫోగాట్ ప్రసూతి సెలవులో ఉన్నందున భారత రెజ్లింగ్ సమాఖ్య మినహాయింపు సెలక్షన్ పాలసీని పూర్తి చేయలేకపోయారు. వినేష్ ఫోగాట్ వంటి మహిళా అథ్లెట్లను బహిష్కరించడానికి లేదా పక్కన పెట్టడానికి మాతృత్వం కారణం కాకూడదని' ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసుపై కూడా ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ చర్యను ద్వేషపూరితమైనదిగా కోర్టు అభివర్ణించింది. ఆమె విషయంలో పదాల ఎంపికపై సైతం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వైపు నుంచి దురుద్దేశం ఉందని స్పష్టంగా అర్థమవుతోందని కోర్టు వ్యాఖ్యానించడం హాట్ టాపిక అవుతోంది. 2025లో మెడల్స్ గెలిచిన వారికే అర్హతను పరిమితం చేసేలా నిబంధనలు ఉన్నాయని ధర్మాసనం తప్పుపట్టింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609